ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 24, జూలై 2025 16 పేజీలు




16వ పేజీలో...

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దుఅత్యవసరమైతే
- డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

# ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్



## ఆగస్టులో సీఎం చేతుల మీదుగా ఎర్త్‌సైన్స్‌యూనివర్సిటీ ప్రారంభోత్సవం

- యూనివర్సిటీ రూపొందించాలి..
- మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి ఎర్త్ యూనివర్సిటీ నిర్మాణం..
- ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ, పీజీ కోర్సులు ప్రారంభం...
- జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే చారిత్రాత్మక అడుగు...
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:**
ప్రపంచంలో గర్వించదగ్గ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పాల్వంచలో బుధవారం యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కమిషనర్ కాలేజ్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రారంభానికి సంబంధించి అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారుల సూచనలతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశపెట్టాల్సిన కోర్సులు,



2 లో..

- రెవెన్యూ అధికారులు పెట్టిన ఫ్లెక్సీలు మాయం
- చర్యలు తీసుకుంటామని చెప్పిన తహసీల్దార్
- మంత్రి పేరుతో కొనసాగుతున్న వసూళ్ల పరంపర...
- డొంకదారి విషయం కొలిక్కివచ్చేనా.?



2 లో..

# బరితెగించిన అక్రమార్కులు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రం సమీపంలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి చాతకొండ వరకు వెళ్లే డొంకదారి పూర్తిగా కబ్జాకు గురైంది... మాకు న్యాయం చేయండి... రికార్డుల ప్రకారం ఉన్న డొంకదారిని వెలికి తీయండి అంటూ రైతులు అభ్యర్థించగా... రెవెన్యూ యంత్రాంగం కదిలింది... గతంలో ఇందుకు సంబంధించి సర్వే చేశారు. నివేదికలను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు... అయితే ఈ డొంకదారి పంచాయతీ ఇప్పటికీ కొలిక్కిరాలేదు. డొంకదారిని కబ్జా చేసిన వారు దర్జాగా తిరుగుతున్నారు. అయితే దీనిపై 'వార్తా' పత్రికలో ప్రత్యేక కథనాలు ప్రచురితమవుతున్న తరుణంలో గతంలో విధులు నిర్వహించిన లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ స్పందించారు. డొంకదారి కబ్జాకు గురైంది... ఆ భూమిలో ఎవరు వ్యవసాయం చేయకూడదని హెచ్చరికలు జారీ చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు... అయితే ఇప్పుడు ఆ ఫ్లెక్సీలు మాయమైపోయాయి. దీనిని బట్టి అక్రమార్కులు బరితెగించారని చెప్పక తప్పడం లేదంటూ

## కొండబాల బీఆర్ఎస్‌కు.. గుడ్ బై?

చక్రం తిప్పుతున్న భట్టి విక్రమార్క

భద్రాచలం దేవస్థానం చైర్మన్ పదవి?

**ఖమ్మం బ్యూరో (ప్రభాతవార్త)**
బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం కొండబాల కోటేశ్వరరావు గతంలో మధిర ఎమ్మెల్యే గాను టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గారు పని చేశారు



2 లో..

## మధ్యాహ్నానికే పాఠశాలకు.. తాళం




2 లో..

**కూసుమంచి, జులై 23 (ప్రభాతవార్త)**
విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యను భ్రష్టుపట్టిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలోనైనా పేద విద్యార్థులకు నాణ్యమైన

- గుట్టుగా సంతకాలు పెట్టి ఇంటిబాట పట్టిన వైనం
- ఆగమవుతున్న విద్యార్థుల భవిష్యత్
- చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్
- ఉపాధ్యాయుల తీరుపై సర్వత్రా విమర్శలు..

## ప్రపంచం గర్వించదగ్గ ఎర్త్ సైన్స్

### (మొదటి పేజీ తరువాయి..)

మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం, నిధుల సమీకరణ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే యూజీ మరియు పీజీ స్థాయిలో బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఎమ్మెస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ కోర్సులు ప్రారంభిం చాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌కు సూచనలు ఇచ్చారు.

రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయి విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, విదేశాలలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను సందర్శించి అభ్యాసం చేసి, అక్కడి అనుభవాల ఆధారంగా మౌలిక సదుపాయాలు, కోర్సుల రూపకల్పన చేయాలని నిర్ణయించారు. అంతేగాక, విద్యార్థులకు పరిశోధనలో ప్రోత్సాహం కల్పిస్తూ, ఉద్యోగ అవకాశాలు పొందేలా యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. దీనికోసం రూసా (ఆర్‌యూఎస్ఏ) నిబంధనల ప్రకారం నిధుల సమీకరణ చేయాలని కూడా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ఉన్నత విద్యా రంగానికి సంబంధించిన కీలక అధికారులంతా సమావేశంలో పాల్గొని, ప్రపంచంలో మొట్టమొదటి ఎర్త్ సైన్స్‌కు ప్రత్యేకమైన యూనివర్సిటీ స్థాపనకు అవసరమైన చర్యలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రికి సమర్పించి, వారి ఆమోదంతో ఆగస్టులో యూనివర్సిటీ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యమ కాలంలోనే ఈ యూనివర్సిటీకి సంబంధించిన సంకల్పం తీసుకున్నట్లు గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖనిజ సంపదకు కేంద్రంగా నిలుస్తుందని, జిల్లాలోని ఖనిజ వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. కలెక్టర్ ఇప్పటికే ఒక నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని, శాసనసభ్యుల సహకారంతో ప్రభుత్వం మద్దతు తీసుకురాగలిగామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జియాలజీ, భూవిజ్ఞానానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు ఉన్నా, పూర్తిగా ఎర్త్ సైన్స్‌కు అంకితమైన విశ్వవిద్యాలయం ఇదే మొదటిదని స్పష్టమైంది. అత్యున్నత స్థాయికి ఈ విశ్వవిద్యాలయం ఎదగాలంటే, యోగితా రాణా లాంటి అనుభవజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ ఎంతో కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన 300 ఎకరాల భూమిలో, మూడు సంవత్సరాలలో శాశ్వత భవనాలు, అవసరమైన వసతులతో కూడిన యూనివర్సిటీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు. అంతిమంగా, ముఖ్యమంత్రి ఆలోచన మేరకు భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి పేరుతో ఈ విశ్వవిద్యాలయాన్ని "డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ"గా నామకరణం చేయాలని మంత్రివర్గం ఆమోదించిన విషయాన్ని మంత్రి తెలియజేశారు.

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎర్త్ సైన్సీ యూనివర్సిటీ ప్రారంభించడం జిల్లా అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. జిల్లా, రాష్ట్ర, మరియు దేశంలోని విద్యార్థులకు ఈ విశ్వవిద్యాలయం ద్వారా వారి యొక్క విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించటానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు మొదలవుతాయని, రాబోయే మూడు సంవత్సరాలలో విశ్వవిద్యాలయంలో కావలసిన అన్ని కోర్సులు ప్రవేశపెడతామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు భూమిపై అవగాహన, భూమికి సంబంధించి అన్ని పరిశోధనలకు సంబంధించిన అన్ని కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు సౌకర్యాలు, వివిధ రకాల కోర్సులు తదితర సదుపాయాలు కల్పనకు వివిధ దేశాల విశ్వవిద్యాలయాల సమన్వయంతో రూపొందిస్తామన్నారు. దీనికిగాను మూడు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆ కమిటీల ద్వారా ఏ కోర్సులు ప్రవేశపెట్టాలి, ఉపాధ్యాయులు నియామకం వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

కమిషనర్ కాలేజ్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ దేవసేన మాట్లాడుతూ... డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఏర్పాటైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించటం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాముడు కాలు మోపిన ఈ భూమిలో అద్భుతమైన యూనివర్సిటీ స్థాపించడంలో దేశంలోనే వివిధ రంగాలలో నిపుణులను కమిటీలో సభ్యులుగా చేయడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు కృషి చేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే జియో లాజికల్ మ్యూజియంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అన్నారు. జిల్లాలో అద్భుతమైన కనీస సంపద, గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఈ జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులు తో పాటు పాటు దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాను కూడా ఒక మారుమూల ప్రాంతం నుండి ఐఐటి చదివి ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనలో పాలుపంచుకోవడం ఎంతో గర్వ కారణంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు క్రాస్ రోడ్ లోపల టూరిజం హోటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూరిజం హోటల్ నిర్మాణ పనులను త్వరితగతిని పూర్తి చేయాలని., ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం మరియు టూరిజం హోటల్ ను ప్రారంభించే విధంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టూరిజం హోటల్ ఆవరణలో ఆకర్షణీయంగా మొక్కల పెంపకం సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ యూనివర్సిటీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వైస్ ఛాన్సర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీ రామ్ వెంకటేష్ సెక్రటరీ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ వి. రామచంద్రన్ రిజిస్ట్రార్ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, సౌందర్య జోసెఫ్ రూసా ప్రతినిధి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బరితెగించిన అక్రమార్కులు...

### (మొదటి పేజీ తరువాయి..)

మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

**– రెవెన్యూ అధికారులు పెట్టిన ఫ్లెక్సీలు మాయం**

చాతకొండ డొంకదారి వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. వార్తా కథనాలకు స్పందించిన అధికారులు హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా వాటిని కూడా తొలగించేందుకు వెనుకాడకుండా ఫ్లెక్సీలను సైతం మాయం చేసేందుకు వెనుకాడటం లేదని పలువురు చెప్పకుంటున్నారు. అయితే గతంలో అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో "...ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా ... చాతకొండ, లక్ష్మీదేవిపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రభుత్వ దారి కలదు... కావున అట్టి దారి పక్కన రైతులు ఎవరూ కూడా అట్టిదారిపై వ్యవసాయం చేయరాదు. అలా చేసినచో చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకొనబడును. కావున గమనించగలరు... తహసీల్దార్... లక్ష్మీదేవిపల్లి" అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయినా కానీ తహసీల్దార్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఫ్లెక్సీలను తొలగించేశారు. అయితే స్వయంగా తహసీల్దార్ చెప్పినా కానీ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, వారి వెనుక ఓ నాయకుడు ఉండి ఇదంతా చేయిస్తున్నాడంటూ బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ఈ డొంకదారిలో సర్వే నంబర్ 137, 136, 139, 130, 142, 145, 147, 116, 102, 106, 104, 29,43,29,27,197,112,9,7 సర్వే నంబర్లకు సంబంధించినభూములు ఉన్నాయి.

**– మంత్రి పేరుతో కొనసాగుతున్న వసూళ్ల పరంపర...**

ఈ డొంకదారిని ఆక్రమించుకొని భవన నిర్మాణాలు చేసుకున్న వారు, ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్న వారి వద్ద నుంచి మంత్రి పేరు చెప్పి మరీ వసూళ్ల పరంపర కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను మంత్రికి నమ్మిన బంటు అని, పత్రికల్లో ఎన్ని వార్తలు వచ్చినా, అధికారులు వచ్చి ఎన్నిసార్లు సర్వేలు చేసినా కానీ చేసేదేమీ లేదు.. మేం చెప్పిందే వేదం... మా వెనుక స్వయానా జిల్లా మంత్రి ఉన్నారు. అందుకే మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే మీరు డబ్బులు ఇవ్వక తప్పదంటూ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే వారి అండదండలతోనే రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం మాయం చేస్తున్నారని పలువురు చెప్పుకొస్తున్నారు.

**– డొంకదారికి జాగా ఇవ్వడానికి మేం సిద్ధం...**

డొంకదారిలో రైతుల పొలాల్లో కలిసిన జాగా ఇవ్వడానికి సంబంధిత రైతులందరూ సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు. అయితే ఈ డొంకదారిలో ఉన్న రైతులందరూ ముందు తమ వద్ద నుంచి కాకుండా మార్కెట్ యార్డు పక్క నుంచి ఉన్న డొంకదారి రికార్డుల ప్రకారం ఎంత పొడవు, వెడల్పుతో అయితే ఉందే అదే కొలతలతో డొంకదారి తీస్తే మా పొలాల్లో కలుపుకున్న జాగాను కూడా విడిచిపెట్టడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామంటూ చెప్తున్నారు. ముందు డొంకదారిలో నిర్మించిన భవనాలను కూల్చివేసి దారి తీస్తే మేమంతా ఇస్తామంటూ వారు చెప్పుకొస్తున్నారు. అలా కాకుండా రైతుల వద్ద నుంచే జాగా తీయాలని చూస్తే ఊరుకోమని, ముందు మార్కెట్ యార్డు నుంచి డొంక తీస్తే అప్పుడు మేమంతా ఇస్తామంటూ రైతులు వాపోతున్నారు.

డొంకదారిలో గతంలో తహసీల్దార్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాయం చేసిన విషయంపై నూతన తహసీల్దార్‌గాను వివరణ కోరగా... తాను ఇప్పుడే వచ్చానని, ఈ విషయం తనకు తెలియదని, తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మధ్యాహ్ననికే పాఠశాలకి తాళం..

### (మొదటి పేజీ తరువాయి..)

విద్య అందుతుదేమోనని భావించిన విద్యార్థులకి ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారింది. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతి లేకుండానే బుధవారం మధ్యాహ్ననికే బడికి తాళం వేసి ఎంచక్కా ఇంటి బాటపట్టారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది పోయి సొంత పనుల కోసం ఏకంగా పాఠశాలను మూసి వేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మౌలిక వసతులను కల్పిస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకి వచ్చిన రోజే ఉపాధ్యాయులు బడి ఎగ్గొట్టడం సర్వత్రా చర్చనీయాంశం అయింది.

**గాడి తప్పిన ప్రభుత్వ ఉపాధ్యాయులు**

సాధారణంగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరవుతారు. కానీ, పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ తనని ఎవరూ చూడటం లేదన్న చందంగా సదరు ఉపాధ్యాయులే విధులకి హాజరైనట్లుగా ఉపాధ్యాయుల హాజరు పట్టికలో సంతకాలు పెట్టుకుని, ఆపై నిబంధనలకి విరుద్ధంగా గుట్టుగా పాఠశాలకు తాళం వేసి విధులకు డుమ్మా కొట్టడం గమనార్హం. సమాజంలో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వీరి వైఖరి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా మారింది. కొందరు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో సన్మార్గంలో నడుస్తూ తరగతి గది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దుతుంటే గాడి తప్పిన నాయకన్ గూడెం ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ ను ఎలా రూపు దిద్దుతారనే ప్రశ్నకి సమాధానం దొరకక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ప్రభుత్వం నుండి నెల నెలా వచ్చే ఐదంకెల వేతనం పై ఉన్న శ్రద్ధ విధుల పట్ల,విద్యార్థుల భవిష్యత్ పై లేకపోవడం శోచనీయం. సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బాధ్యతారాహిత్యంతో అడ్డదారిలో బడులు ఎగ్గొట్టడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బడికి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య**
**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం మధ్యాహ్ననికే పాఠశాలకి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య అని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయులు నిరక్ష ్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమీషనర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**ఎంఈవో వివరణ...**

ఇదే విషయంపై ఎంఈవో రాయల వీరస్వామిని ఫోన్ లో వివరణ కోరగా, విద్యార్థిసంఘాల బంద్ పిలుపులో భాగంగా మండలవ్యాప్తంగా విద్యార్థులందరూ పాఠశాలలకు హాజరైన తరువాత విద్యార్థిసంఘ నాయకులు బంద్ చేపించారు. మండలం మొత్తం చేశారు. మండలకేంద్రంలోని పాఠశాలలలో కూడా బంద్ చేశారు. అయినా ఉపాధ్యాయులంతా సాయంత్రం స్కూల్ అయిపోయే సమయం వరకు ఉన్నాం. నాయకన్ గూడెం పాఠశాలలో ఉపాధ్యాయులు ఎప్పుడు వెళ్లారనేది నేను తెలుసుకుని, వాస్తవం అయితే వారిపై చర్యలు తీసుకుంటాం..అని తెలిపారు. విద్యార్థి సంఘాల బంద్ రోజు ఉపాధ్యాయులు కూడా వెళ్లిపోవచ్చని సర్క్యులర్ ఏమైనా ఉందా అని అడిగితే అలాంటిదేమీ ఉండదు. విద్యార్థులు వెళ్లిపోయినా, ఉపాధ్యాయులు పాఠశాల సమయం అయిపోయేవరకు పాఠశాలలోనే ఉండాలని తెలిపారు.

## కొండబాల బీఆర్ఎస్‌కు గుడ్ బై?

### (మొదటి పేజీ తరువాయి..)

రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలుగా సుదీర్ఘకాలం పాటు కొనసాగుతున్న కొండబాల మొదట కాంగ్రెస్ పార్టీలో పని చేశారు తర్వాత టిడిపిలో చేరారు టిడిపిలో జిల్లా పార్టీ అధ్యక్షులుగాను పనిచేసి తదనంతరం బి ఆర్ఎస్ లో తుమ్మల నాగేశ్వర్ తో పాటు చేరారు బి ఆర్ఎస్ ప్రభుత్వం లో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా పనిచేశారు ఇటీవల కాలంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు దగ్గరగా ఆయన ఉంటున్నట్టు తెలుస్తోంది భట్టి ద్వారాపార్టీలో చేరాలని మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది వైరా నియోజకవర్గంలో కలకొడుమ గ్రామానికి చెందిన కొండ బాల కోటేశ్వరరావు కు మధుర నియోజకవర్గంతో రాజకీయంగా మంచి సంబంధాలు ఉన్నాయి ఆయనకు కొంతమేర అనుచర ఘనం కూడా ఉంది ఈ ఈ మేరకు కొండబాల తన అనుచరులతో కాంగ్రెస్లో చేరే విషయమై మంతనాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది కొండ బాల కాంగ్రెస్ లో చేరడం వల్ల పార్టీ పరంగాను తనకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో భట్టి విక్రమార్క ఆయనను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న తెలుస్తోంది రానున్న స్థానిక సంస్థ ల బలమైన నాయకులు ఉండకూడదనేఆలోచనతో ప్రత్యర్థ పార్టీల నుంచి కీలక నేతలను చేర్చుకోవాలనే ఆలోచనలో బట్టి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అలాగే సామాజికంగా చూసినప్పుడు కూడా కొండవల కోటేశ్వరావు సామాజిక వర్గీయులు టిఆర్ఎస్ లోను అలాగే కాంగ్రెస్ లోనే ఉన్నారు కొండబాలు తీసుకోవడం వల్ల సామాజికంగా కూడా ఇప్పటికి ఉన్న బలంతో పాటు మరింత బలం వణుగూరుతుందని ఆలోచనతో డిప్యూటీ సీఎం ఉన్నట్లు తెలుస్తోంది దీంతో పాటు కొండ బాల కోటేశ్వరరావుకు భద్రాచలం దేవస్థానం చైర్మన్ పదవిని ఇప్పించాలని ఆలోచన ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది వీటన్నిటి నేపథ్యంలో రానున్న కాలంలో స్థానిక సంస్థ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కు చెందిన పలువురు క్రియాశీలక నేతలు అలాగే నాయకులు కాంగ్రెస్లో చేరే అవకాశం ఉన్నట్లు వినికిడి

# ఏవోకు తృటిలో తప్పిన ప్రమాదం

## - అండర్ బ్రిడ్జిలో మునిగిన కారు

## - రైతుల సహకారంతో తప్పిన ప్రాణహాని



కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త :

అండర్ బ్రిడ్జి యందు వరద నీటిని అంచనా వేయకుండా మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కారుతో ముందుకు వెళ్లగా ఒకేసారి వరద నీరు పెరగడంతో ప్రయాణం చేస్తున్న కారు పూర్తిగా నీటిలో మునగగా ఆ సమయంలో ప్రాంతంలో ఉన్న రైతులు సహకరించడంతో ఏవో ను బయటకు తీసుకువచ్చి నుండి తప్పించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విధి నిర్వహణలో బుధవారం వ్యవసాయ అధికారి బట్టు అశోక్ చర్లపల్లి మనపాడు రహదారి మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఈ అండర్ బ్రిడ్జి అందు వర్షాకాలం వస్తే ఎల్లప్పుడూ వరద నీరు తో ఉండటం మామూలే. అయితే చర్లపల్లి వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు నిల్వ తక్కువగా కనిపించడంతో లోతు గమనించకుండా కార్ తో సహా ముందుకు సాగారు. మొదట నీరు తక్కువగా కనిపించడంతో కారుతో నేరుగా బ్రిడ్జిలోకి వెళ్లారు. అనూహ్యంగా నీటి మట్టం అధికంగా ఉండటంతో కారుతో సహా వ్యవసాయ అధికారి నీటిలో మునిగిపోయారు. అదృష్టవశాత్తు ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్న రైతులు స్పందించి వెంటనే ఆయనను బయటకు తీసుకువచ్చి ప్రాణాపాయాన్ని తప్పించగలిగారు. ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. వర్షాకాలంలో అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవడం వల్ల తరచు ప్రమాదంగా మారిపోతోందని, దీనిపై రైల్వే శాఖ చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రతి అండర్ బ్రిడ్జి వద్ద నీరు తొలగించే మోటార్లు ఏర్పాటు చేయడంతో పాటు, జాగ్రత్త చర్యల్లో భాగంగా పహారా సిబ్బంది ఉండేలా చూడాలని, మీరు ఎంత లోతు నిల్వ ఉందో సూచిక బోర్డులు పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థి నిలయంకు బియ్యం వితరణ

చర్ల, జూలై 23 ( ప్రభాతవార్త ) :



చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు పాయం ఆకాంక్ష రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె తల్లి భూదేవి 25 కేజీల బియ్యం, బిస్కెట్స్ లను అందచేసారు. బుధవారం నిలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో భూదేవి కమిటి సభ్యులకు వితరణను అందించారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు మాట్లాడుతూ వితరణ అందచేసిన దాతకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి కొరకు ముందుకు వస్తున్న వారి అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతలు అందచేస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటి సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, మహిళా ప్రముఖ్ బందా స్వరూప రాణి, భూదేవి కుటుంబ సభ్యులు సతీష్, భార్గవ్ పాల్గొన్నారు.

# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రారంభం

## -ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు





చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నందు ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ థియేటర్‌ను స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కాగా మొదటి రోజే ఐదు ఆపరేషన్‌లను వైద్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... ఇప్పటి నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు అందుబాటులోకి వచ్చాయని, గతంలో ట్యూబెక్టమీ ఆపరేషన్ కోసం ప్రజలు 60 కిలోమీటర్లు దూరం వెళ్ళి భద్రాచలం ఆసుపత్రికి వెళ్ళేవారని, ఇప్పుడు చర్లలో ట్యూబెక్టమీ సేవలు అందుబాటులోకి రావడం చర్ల పరిసర ప్రాంతాల్లోని మహిళలకు చాలా మేలు చేసినట్లయ్యిందని అన్నారు. ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటిడిఏ పీవో బి.రాహుల్, జిల్లా వైద్యాధికారులను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విమానాశ్రయ ఏర్పాట్లులో ప్రత్యేక చొరవ చూపండి

## -కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు మాజీ ఎంపీ సీతారాంనాయక్ వినతి



సారపాక, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం, వరంగల్ (మామునూరు)లో నూతన విమానాశ్రయాలు నిర్మించే విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును ఢిల్లీలోని అధికారిక నివాసంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీతారాంనాయక్ మాట్లాడుతూ ... కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, విమానాశ్రయాలు నిర్మించే విషయంలో చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలియజేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సరైన ప్రదేశాన్ని చూపించడంలో తాత్సారం చేస్తున్నారని, దీంతో నూతన విమానాశ్రయాల నిర్మాణం కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో ఉన్న విధంగా 800ల ఎకరాలు కేటాయించాల్సి ఉందని, కానీ 600ల ఎకరాలు మాత్రమే కేటాయించిందని, మిగతా 200ల ఎకరాల భూమి కేటాయిస్తే వెంటనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎంత ఖర్చు అయినా భరించి రెండు చోట్ల విమానాశ్రయం నిర్మాణం చేయాలనే సంకల్పంతో ఉన్నారని, త్వరగా నిర్మాణం చేసేందుకు మంత్రిత్వశాఖ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# బోనస్ రైతులకు అందేనా..?

## - రెండు నెలలు దాటినా జాడ లేని బోనస్

అశ్వాపురం (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ ఇంకా రైతుల ఖాతాలో జమ కాలేదని,గత వానాకాలం సీజన్ లో మాత్రమే రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇచ్చారని,తదుపరి ఏసంగి సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని.సుమారు ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు దాటినా ఇంతవరకు బోనస్ పడక ఇబ్బందులు పడుతున్నామని.ప్రభుత్వం మద్దతు ధర మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని బోనస్ వేయలేదని మండల రైతులు ఆవేదన చెందుతున్నారు.దిగుబడి తగ్గినా బోనస్ వస్తుందన్న ఆశతో సన్నవడ్లు సాగుచేస్తే ఇంతవరకు బోనస్ ఊసే లేదని,ఎవరిని అడగాలో కూడా అర్థం కావట్లేదని రైతులు వాపోతున్నారు.ఖరీఫ్ సీజన్ మొదలయ్యిందని,ఈ సమయంలో బోనస్ పైసలిచ్చినా పెట్టుబడులకు ఉపయోగపడుతుందని గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు.ఈ విషయంపై ప్రభాత వార్త డి ఎస్ ఓ ని వివరణ అడుగగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని,నిధులు మంజూరు కాగానే రైతుల ఖాతాలో బోనస్ పైసలు జమ చేయటం జరుగుతుందని తెలియచేసారు.

# నేరాలు-దారుణాలు

# ప్రాణం తీసిన ఈత సరదా

## - యువకుడు దుర్మరణం

బూర్గంపాడు, జూలై 24, ప్రభాతవార్త:



ఈత సరదా ఓ యువకుని ప్రాణం తీసింది. స్నేహితులతో కలిసి సీతారామ ప్రాజెక్టు కాలువలో ఈత కొట్టేందుకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందాడు. బూర్గంపహాడ్ మండల పరిధిలో సీతారామ ప్రాజెక్టు వద్ద బుధవారంసంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడ ప్రసాద్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పినపాక పట్టి నగర్ గ్రామానికి చెందిన నందు,శివ,బాబు పాత పినపాక సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాలువకు ఈతకు వెళ్లారు.అందులో ఒకరికి ఈత కొట్టేందుకు రాకపోవడంతో ఒడ్డుపైనే ఉన్నాడు. నందు, శివ కాలువలోకి దూకారు. నందు ఒడ్డుపైకి చేరుకోగా.. శివ నీళ్లలో మునిగి గల్లంతయ్యాడు.తోటి స్నేహితులు వారి కుటుంబ సభ్యులకు తెలుపగా వారు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ఐ మేడ ప్రసాద్ సిబ్బంది, స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని బయటకి తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మేడ ప్రసాద్ తెలిపారు.

# మైనర్ కుతురును కొట్టిన తండ్రిపై కేసు నమోదు..

కొత్తగూడెం టౌన్, జూలై 23 - ప్రభాతవార్త:



బుర్గంపాడు మండల సారాపాక గ్రామంలో మైనర్ బాలిక (8) ను తండ్రి అయిన మిర్యాల రమేష్ కొట్టుతున్నదని టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారం గా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ బానోత్ సందీప్, కేస్ వర్కర్ జి. భవాని, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రోటెక్షన్ యునిట్ పివో యన్.ఐ.సి. అదారి శేషయ్య, అవుట్ రీచ్ వర్కర్ యస్. లత, ఐసిడిఎస్ సుపర్ వైజర్ నక్కుబాయి తదితరులు బుర్గంపాడు, సారాపాక లోని బాలిక ఇంటికి రెస్క్యు కు వెళ్లి చేయగా బాలిక తన తల్లి తో కలిసి తన అమ్మమ్మ ఇంటికి కురివి వెళ్లినట్లు తెలిసింది. బాలిక తో విడియో కాల్ లో మాట్లాడిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా జరిగిన విషయం తెలుసుకుని, బాలిక తండ్రి పై పోలీస్ కేసు నమోదు కు ఆదేశాలు ఇచ్చారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాలతో సుపర్ వైజర్ నక్కుబాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బుర్గంపాడు మేడ ప్రసాద్ ఫిర్యాదు స్వీకరించి క్రైమ్ నెంబర్ 206/2025 క్రింద యఫ్.ఐ.ఆర్. నమోదు చేశారని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలను ఎవరైన కొట్టిన, చైల్డ్ మ్యారేజ్లు చేసిన, చైల్డ్ లేబర్ గా పని చేయిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి ఫిర్యాదు చేయలని, కాలర్ యొక్క వివరాలు పూర్తిగా గోప్యంగా వుంచబడుతాయని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా తెలిపారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

ముదిగొండ ప్రభాతవార్త:



మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన మరికంటి నాగేశ్వరరావు (38) మార్నింగ్ వాకింగ్ కి వెళుతూ హఠాత్తుగా కుప్పకూలినాడు. అది గమనించిన సహచరులు హుటాహుటిన 108 కాల్ చేయగా ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో మరికంటి నాగేశ్వరరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ వైద్యులు పరిస్థితి విషమిచ్చినట్లుగా చెప్పటంతో అక్కడనుండి ప్రవేట్ హాస్పటల్ కు తరలిస్తుండగా మృతి మృతి చెందాడు.

# మీ సేవ ద్వారా సేవలను సీఎస్‌సీ వీఎల్ఈలకు అప్పగించాలి

**-గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి సేవలను తీసుకురావాలి**

**-గ్రామీణ డిజిటల్ సేవా సమాఖ్య**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మీ సేవా ద్వారా అందిస్తున్న వివిధ సేవలను సీఎస్ఈ వీఎల్ఈలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని తద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని రకాల సేవలు అందే విదంగా ప్రభుత్వం చేపట్టాలని గ్రామీణ డిజిటల్ సేవా సమాఖ్య సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా సీఎస్‌సీ వీఎల్ఈ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కాక రాంబాబు, పలువురు మండల సభ్యులు బుదవారం ఒక ప్రకటనలో ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మీ సేవా సేవలో ప్రైవేటు బాగాస్వామ్యం ఇవ్వడంతో వీఎల్ఈలకు అన్యాయం జరుగుతుందని, వీఎల్ఈల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం మీ సేవా, సీ ఎస్ఈ, వీఎ ల్ఈలకు రెండింటికి సమాన అవకాశం కల్పించాలని తద్వారా గ్రామీణ నిరుద్యోగ యువతకు అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలకు డిజిటల్ సేవలను అందిస్తూ విలేజ్ లెవెల్ ఎంట్రా ప్రెనర్స్ ఎంతో సమర్దవంతంగా పనిచేస్తున్నారని గ్రామాల నుంచి జిల్లాలకు ప్రజలు వెళ్ళకుండా నిత్యావసర డాక్యుమెంట్లు, సర్టిఫికేట్లు, రేషన్, పెన్షన్, స్కాలర్‌షిప్, పాన్‌కార్డు వంటి ఎన్నో ప్రభుత్వ సేవలు పొందడానికి సీఎస్ఈ కేంద్రాలు ప్రధాన వేదికగా మారాయని, ఇటీవల మీ సేవా కమీషనర్ తీసుకున్న నిర్ణయం, మీ సేవా సేవలను ప్రైవేటు బాగస్వామ్యం ద్వారా ఇవ్వాలన్న నిర్ణయం బీఎల్ఏలకు అన్యాయం చేసినట్టేనని వారు గుర్తు చేశారు. గ్రామీణ డిజిటల్ బారత్ ముందుకు తీసుకెళ్ళాలంటే సీఎస్ఈ, వీఎల్ఈలతో మీ సేవను కలిపి ఒకే తాటిపై సేవలు అందించడం తగిన మార్గం అవుతుందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో బీఎల్ఏలు పాండు, రమేష్, సురేష్, సమ్ములు, చంటి, తదితరులు ఉన్నారు.




## ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా బండారు అరుణ్ చందు , పాయం రవి వర్మ**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాచలం 12 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యులు జల సూత్రం శివరామ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశం టీ.చైతన్య అధ్యక్షతన హరిత టూరిజం హోటల్ నందు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే.శివరాం ప్రసాద్, రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షుడు ఎం.వి.ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు పి.కిషన్ రావు, సీనియర్ న్యాయవాది నందూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భారత దేశంలోనే అతిపెద్ద సంఘమని, ఎప్పటికప్పుడు న్యాయవాదుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక న్యాయవాదుల సమస్యలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లవేళల న్యాయవాదులకు అండగా నిలిచిన ఏకైక సంఘం ఐలు అని సంఘమని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుష్పలత, యం.సంధ్యారాణి, ఎ.అంజిలి కుమారి, కృష్ణవేణి, విద్యాధరి, భజన సతీష్ కుమార్, సింగారం మల్లేష్, ఉప్పు గౌతమ్ కుమార్, కొత్త మల్లేశ్వర రావు, ఎస్.మహేష్, బి.వి.కార్తీక్, అరవింద్, సంద్ర భుపేందర్, కోరాడ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 23/07/2025 నాటికి రెండు కోట్ల మంది ప్రయాణించిన సందర్భంగా భద్రాచలం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు వ్యాసరచన, రంగోలి, పెయింటింగ్ పోటీలు నిర్వహించగా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్దినిలు ప్రతిభ చాటారు. అందులో వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన 1.ఎడ్ల శ్రీ కారుణ్య పదవ తరగతి మొదటి బహుమతి, 2.సున్నం కీర్తిక పదవ తరగతి రెండో బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు గారి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.తమ విద్యా సంస్థలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్‌మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు ఆనందం వ్యక్తం చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.




## విద్యాసంస్థల బంద్ విజయవంతం -పీడీఎస్,ఎస్ఫ్ఐ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగిందని వామపక్ష విద్యార్థి నాయకులన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్,పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ అధ్యక్షతన జరగగా.. ఎస్ఎఫ్ఐ,పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు భూపేందర్, శివప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, గత కొన్ని సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రార్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే ఎంఈవో,డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలు ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు, పాఠశాల, కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, ఆదిత్య స్టాలిన్ మనోజ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో మహాలక్ష్మీ పథక విజయోత్సవ సంబురాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బుధవారం మహాలక్ష్మి పథక విజయోత్సవ సంబురాలు డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు వ్యాస రచన పోటీ, చిత్ర లేఖనం, రంగవల్లి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ కనబరిచిన విద్యార్థినులకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు. అదేవిధంగా రోజువారీ ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళా ప్రయాణికులను సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు గౌతమి, శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు, భద్రాచలం మహిళా సంఘ అధ్యక్షురాలు ద్రాక్షాయిణి, ఆర్టీసీ వెల్ఫేర్ బోర్డు మెంబర్లు కవిత, భద్రం, మహిళా సంఘ సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, భద్రాచలం ఆర్టోసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## పాముకాటుకు గురైన విద్యార్దినికి పరామర్శ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం గౌరవరం ఆశ్రమ పాఠశాలలో ఇటీవల పాముకాటుకు గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విద్యార్దిని కంగాల నవ్యను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుదవారం పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆద్వర్యంలో విద్యార్ది ఇంటి వద్ద పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గౌరవరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్దులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్దులపై ప్రత్యేక శ్రద్ద చూపించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నటరాజస్వామి, తెల్లం హరికృష్ణ,కనుబుద్ది దేవా, కంగాల రమేష్, సందీప్‌రెడ్డి, కంగాల లక్ష్మణ్, నాగరాజు, గడ్డం కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## వీ.ఎస్.అచ్యుతానందన్ మృతి సీపీయంకు తీరని లోటు




సారపాక, ప్రభాతవార్త : కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వీ.ఎస్.అచ్యుతానందన్ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో వీఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అనేక కష్టాలని తట్టుకొని కేరళలో సిపిఎం పార్టీని బలోపేతం చేసిన నాయకుల్లో వీఎస్ ఒకరని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి అధికార పార్టీని విరకాటంలో పెట్టిన ఘనుడని కొనియాడారు.వీ.ఎస్ వంటి గొప్ప నాయకుడు కేరళలోనే కాదు దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ గొప్ప నాయకున్ని కోల్పోయారని తెలిపారు.అందుకోసం అచ్యుతానందన్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కె అబిదా, మోనిక, గామాలపాటి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కూతురు ని తన్నిన తండ్రిపై కేసు నమోదు

బూర్గంపహాడ్/సారపాక, జూలై 24, ప్రభాతవార్త: కన్న కూతురిని తన్నిన తండ్రిపై బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై మేడ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సారపాకలో ఐటీసీ కర్మాగారంలో పనిచేసే వ్యక్తి తన కూతురు అయిన మైనర్ బాలికను కాలితో తన్నుతూ భయభ్రాంతులకు గురి చేయగా బాలిక ఈ సమాచారాన్ని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా పిర్యాదు చేశారు . దీంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ సక్కుబాయి విచారణ చేపట్టి బాలిక తండ్రి పై బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై మైనర్ బాలిక తండ్రి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారీ వర్షాల నేపద్యంలో వినియోగదారులు, రైతులు అత్యంత జాగ్రత్త వహించాలి

**- వినియోగదారులకు సూచనలు చేసిన విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్**



**కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:**

వచ్చే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ కోరారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి గిబివిశిదిదిలి టోల్ ఫ్రీ న్గ. 1912 ద్వారా తెలియచేయగలరు.

- ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

- పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు.

- ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.

- సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.

- ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు.

- రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్‌లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీఎన్‌పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

## టెండాల్ సూపర్వైజర్ పోస్టు కొరకు ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణ

**రుద్రంపూర్, జూలై 23 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ బుధవారంన కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో టెండాల్ సూపర్వైజర్ పోస్టు కోసం కొత్తగూడెం ఏరియా యాజమాన్యం వారు ప్రాక్టికల్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెండాల్ సూపర్వైజర్ పోస్టు 01 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు, ఇద్దరు దరఖాస్తు చేసుకొనగా వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం టెండాల్ సూపర్వైజర్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఏరియా వర్క్ షాప్‌లో టెండాల్ సూపర్వైజర్ టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది. ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్, టెండాల్ సూపర్వైజర్ ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం జీ.వి.మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్‌తో పాటు ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది డి. కిషోర్ కుమార్, టెండాల్ సూపర్వైజర్ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి...

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, టీబీజీకేఎస్ ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సానుకూలంగా స్పందించారు. బుధవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ కు వివరించారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు.. పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మునుగడకు అభివృద్ధికి దోహదపడే పలు ఇతర రంగాలపై దృష్టి పెడుతున్నట్లు సింగరేణి సిఎండి వివరించారు. కార్మిక సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ఉత్పాదకత పెంచుకోవాలని వివరించారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా చెల్లించాలని ప్రతిపాదించగా ఆయన గతం కంటే ఎక్కువ లాభాలే వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, పుట్ట మధు, కోరు కంటి చందర్, దుర్గం చిన్నయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## తేనెటీగల పెంపకంపై శిక్షణ తరగతులు ప్రారంభం

**రుద్రంపూర్, జూలై 23 – ప్రభాతవార్త:**



సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో జీకేఓసి, వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల మహిళలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద తేనె టీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర ద్వారా ఉచిత శిక్షణతో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడంలో భాగంగా తేనెటీగల పెంపకం పై ఆసక్తి కలిగి దరఖాస్తు చేసుకున్న జీకేఓసి మరియు వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల (అనగా (కొత్తగూడెం (6,7,8,9 వార్డ్ లకు చెందిన నిర్వాసితులకు), (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి(చుంచుపల్లి మండలం), రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్, ప్రశాంతి నగర్) 100 మంది మహిళలకు మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే బుధవారం ఈ ఉచిత శిక్షణ తరగతులనురుద్రంపూర్ ప్రగతివనం నందు ప్రారంభించడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజం ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం వారు కల్పిస్తున్న ఈ ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణ శిబిరానికి ఆసక్తితో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని స్వయం ఉపాధిని పొందుకోవాలని ఈ శిక్షణ తరగతులు ఈ వంద (100) మందిని బ్యాచులుగా చేసి మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తారని బ్యాచ్ కి 25 మంది చొప్పున సభ్యులు ఉంటారని, శిక్షణ అనంతరం తేనెటీగల పెంపకం కు సంబంధిత పరికరాలను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

**కొత్తగూడెం టౌన్, జూలై 23 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం లోని భవితా కేంద్రాన్ని సందర్శించి, దివ్యాంగ పిల్లలతో, వారి తల్లిదండ్రులతో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా ఇంటరాక్ట్ అయ్యారు. దివ్యాంగ పిల్లలకు అందవలసిన సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల యొక్క కౌశలాలను అభివృద్ధి పరచుకొని, సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే విధంగా ఈ భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. దివ్యాంగ పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలాస్ , ఉన్నత విద్యాశాఖ కమీషనర్ శ్రీమతి దేవసేన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్స్ రాజీవ్ , మదన్ మోహన్, ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి, జిల్లా కోఆర్డినేటర్‌లు నాగరాజ శేఖర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# మొర్రేడువాగులోకి చేరిన వరదనీరు



**లక్ష్మీదేవిపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త):**

గత రెండు రోజుల్లో కురుస్తున్న వర్షాలకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వరద నీరంతా ముర్రేడువాగులు చేరుతుంది. దీంతో బుధవారం మొర్రేడువాగు భారీగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లోని నీరంతా వచ్చి చేరుతుండటంతో లక్ష్మీదేవిపల్లి వద్ద వాగు ఉధృతి పెరిగింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# ప్రముఖ నాట్యాచార్యులు మారీదు శాంతి మోహన్ మృతి

- సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, జూలై 23 - (ప్రభాతవార్త):**

ప్రముఖ నాట్యాచార్యులు, అభినయ కూచిపూడి నాట్య నిలయం నిర్వాహకులు, కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి మారీదు శాంతి మోహన్ వృద్ధాప్యంతో మృతి చెందారు. పాల్వంచ గోవర్ధన గిరి కాలనీలోని ఆయన నివాసంలో ఉంచిన భౌతికకాయాన్ని బుధవారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నాట్యాచార్యులుగా శాంతి మోహన్ తెలుగు రాష్ట్రాల్లో పేరొందిన వ్యక్తి అని, వేలాది మంది విద్యార్థులకు, యువతీయువకులకు కూచిపూడి, భరతనాట్యంలలో తీర్చిదిద్దారన్నారు. జాతీయ, రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చి, అనేక అవార్డులు పొందారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మణి, సాంబ, సునీల్, వేముల కొండలరావు, పాకాపాటి రోషయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రెండు మూడు రోజులు వర్షాలు... మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ బి. రమణారెడ్డి...

**లక్ష్మీదేవిపల్లి, జూలై 23 - (ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం పోలీసులు హెచ్చరిక... రానున్న రెండు మూడు రోజుల్లో లక్ష్మీదేవిపల్లి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి ప్రజలకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని తెలిపారు. అలాగే చిన్న పిల్లలు కాలువలు దగ్గరికి అధికంగా నీళ్లు పారే డ్రైనేజీల దగ్గరికి చిన్న పిల్లలను వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అధిక వర్షాలతో వాగులు వంకలు, ఉప్పొంగినప్పుడు వాటిని దాటి ప్రయాణించకూడదు ముఖ్యంగా రైతులు పొలాల దగ్గరికి వెళ్లేటప్పుడు వర్షం కారణంగా వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఎక్కువగా ఉండటం వలన వాటిని దాటి ప్రయత్నాలు చేయొద్దని ప్రమాదాల బారిన పడతారని రోడ్లపై వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తే ఆ మార్గంలో రాకపోకలు నివారించాలని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వీధుల్లో రహదారుల వద్ద ఐరన్ కరెంటు స్తంభాలు తీగలు ఐరన్ వైర్లు తడిగా ఉండే అవకాశం ఉండటంతో వాటిని పట్టుకోవడం లాంటి చేయవద్దని సూచించారు అలాగే తీవ్ర వర్షాలు కారణంగా పాత ఇల్లులు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి ఇళ్లను ముందుగానే ఖాళీ చేయాలని సూచించారు. మండల ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో 100 డయల్ చేయండి లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ రమణారెడ్డి కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8712682035. రమణారెడ్డి 8712682036 స్టేషన్ నెంబర్కు సమాచారం అందించాలని తెలిపారు.

# నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యపర్చింది ప్రజానాట్యమండలి

- తెలంగాణ సాంస్కృతిక విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలి
- రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్ డిమాండ్




**పాల్వంచ టౌన్, జూలై 23 - (ప్రభాతవార్త):**

తెలంగాణలో నాడు ప్రజల్ని అరాచకంగా సాదించి బానిసలుగా ఎంచి రజాకార్ల దాడులతో నియంతృత్వాన్ని సాగించిన నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యపర్చి తెలంగాణ పోరాటానికి సాయుధాన్ని చేసింది ప్రజా నాట్య మండలి అని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్ అన్నారు., బుధవారం నాడు సీఆర్ భవన్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడవ మహాసభను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సమాజంలో ఉన్న మూఢ విశ్వాసాన్ని, కులమత దురహంకారానికి వ్యతిరేకంగా ప్రజల్ని కళారూపాయాల ద్వారా ఆలోచింపజేసి సమాజాన్ని చైతన్య పరుస్తుంది ప్రజానాట్యమండలి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలని, అర్హులైన కళాకారులందరికీ సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వృత్తి కళాకారులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వేముల కొండలరావు, నరాటి ప్రసాద్, సురేందర్, కాటూరి రాము, అడుసుమల్లి సాయిబాబు, ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

- పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి
- హాస్టల్ విద్యార్థులకు మేస్‌చార్జీలు కాస్మోటిక్‌చార్జీలు పెంచాలి
- టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి




**ఆళ్లపల్లి జూలై 23 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలో వామపక్ష విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపుమేరకు బుధవారం ఏఐ ఎస్ ఎఫ్ తాళ్లపల్లి వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎస్కే నసీర్ డీఎస్ యు నాయకులు లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ఫీజుల కోసం నాన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడంతో మాయమాటలు చెప్పి ఎనిమిది కోట్ల స్కాలర్షిప్ ఫీజులు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడి ఫీజులు చెల్లించలేకపోతున్నారని కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టులను ఆవిష్కరించిన కాచం సత్యనారాయణ గుప్తా

**పాల్వంచ టౌన్, జూలై 23 - (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో జీఎస్ కన్వెన్షన్ హాల్ లో చలపది ప్రకాష్ ఆధ్వర్యంలో వైశ్య వికాస వేదిక ఆగస్టు మూడో తేదీన హైదరాబాదులో ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలని వైశ్యవికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా అన్నారు. వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వైశ్యులకు 30 ఎంపీపీ, 30 జెడ్పిటి సి, కనీస ఒక జడ్పీ చైర్మన్, ఒక మేయర్, 15 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు అవకాశం కల్పించాలని అన్నారు. ఈడబ్ల్యు ఎస్ లో వర్గీకరణ తెచ్చే వరకు వైశ్య వికాస వేదిక పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడుమూరి దయాకర్, చవ్వ సంతోష్ కుమార్ గిరిధర్, సంక రవి, సర్వేష్, వంకదార కుమార్, పెండ్యాల రోజా లక్ష్మి మహంకాళి సాయి, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, ఉపేందర్, కోటి, సంక రమ, దారా మాధవి, మోని కపెండ్యాల సతీష్, గిరి, ఉప్పల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎస్సై జవ్వాజి వెంకటేశ్వర్లు, దోగిపర్తి సతీష్, రాజేష్, బచ్చు శ్రీనివాస్, సత్యనారాయణ, కేశ శీను, రాయపూడి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



# సంఘ నాయకులు ములకలపల్లిలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం




**ములకలపల్లి, జూలై 23 (ప్రభాతవార్త) :**

ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎండి.సోహేల్, వంజరాపు సూర్య, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సమ్మయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండలంలో బుధవారం చేపట్టిన బంద్ సంపూర్ణమైంది. ములకలపల్లి, పూసుగూడెం, జగన్నాధపురం, రాజుపేట, మాధారం, భగత్సింగ్నగర్ ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో బంద్ నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖామంత్రిని నియమించలేదని, కొన్నేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీచేసి అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, మెస్, కాస్మొటిక్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆయా విద్యాసంస్థల బంద్ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, రాంచరణ్, కొర్సా ధనుష్, అభి, పుష్పాల చరణ్, దివ్య, వాణి, సౌజన్య, రమ్య, ప్రీతి, సుప్రియ, మాధురి, దీక్షిత, ప్రవీణ్, బాలచరణ్, గుగ్గం నరేష్, దుర్గ, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యార్థి సమస్యలు పరిష్కారానికై దశల వారి ఆందోళన..

**బోనకల్, ప్రభాతవార్త:**



యూఎస్పీసీ బోనకల్ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై యు ఎస్ పి సి దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా యూఎస్పిసి బోనకల్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం బుధవారం నాడు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయవిద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు యాకుబ్ పాషా, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు గార్లపాటి చిన్న రంగారావు. ఉపాధ్యక్షులు పి. గోపాలరావు.కార్యదర్శులు పి నరసింహారావు. ఎన్ .వెంకటేశ్వర్లు సిహెచ్. కోటేశ్వరరావు పి. రాణి, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే లక్ష్మణరావు.ఎన్. నాగ మహేష్ ,శ్రీరామారావు జి. శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు.సత్యానందం, బానోతు. రమేష్ గురుకుల.ఉపాధ్యాయులు పరమేశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, పి ఎల్ టి ఏ మంగతయారు, సరస్వతి, డి. చంద్రకళ, టి.మేరీ, జె .విజయనిర్మల, ఎం .లక్ష్మి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందు విజయవంతం

**బోనకల్, ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఎ.ఐ.ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజవంతం . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల కన్వీనర్ ఇండ్ల సుధాకర్ మాట్లాడుతూ.. నేడు తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ ఇచ్చిన ప్రాధాన్యత విద్యారంగం వైపు చూపెట్టని పరిస్థితి కనబడుతోంది. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తోంది నేటికీ తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా సిగ్గుచేటు. ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి. కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖ విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. నేడు రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ డీఈవో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి, అద్దె భవనాల్లో కొనసాగుతున్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మూతబడ్డ ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల పైచీలకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని. పెండింగ్లో ఉన్నటువంటి మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని దూర ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులకు శిలీబీ హాస్టలను ఏర్పాటు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహం శిధిలా వ్యవస్థలో ఉండడం వలన ఈ వర్షాకాలంలో పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి కావున ఉన్నతాధికారులు ఎస్సీ వెల్ఫేర్ అధికారి స్పందించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో్ ్లు విద్యార్థి సంఘం నాయకులు ఇండ్ల సంతోష్ మాతంగి అజయ్ ఇండ్ల నవీన్ గుండెపోగు సైదా కిరణ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై సబ్సిడీ తగ్గించాలనే కుట్రలు చేస్తుంది...

- నానో యూరియా వాడకం తగ్గించాల్సిందే..
- రైతు సంఘం నాయకులు మాదినేని డిమాండ్..

**చింతకాని ప్రభాతవార్త జులై 23:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా పై ఇచ్చే సబ్సిడీను తగ్గించాలనే కుట్రలు చేస్తుందని అలా కుట్ర చేస్తే సహించేది లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం మండల పరిధిలో కొదుమూరు గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు యూరియా వాడకం వల్ల అధిక దిగుబడులు వచ్చి రైతు లాభం పొందే అవకాశాలు ఉన్నప్పటికీ దానిపై ప్రభుత్వానికి సబ్సిడీని అరికట్టేందుకు ఇలాంటి పన్నాగాలు చేసి రైతులను ఊబిలో పడేసి పరిస్థితులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు వ్యవసాయ శాఖ అధికారులను పెట్టి నానో యూరియా వాడకాన్ని అధికంగా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు అనధికారం నుండి ఏ విధంగా అయితే రైతులకు సబ్సిడీ కింద యూరియా ఇస్తున్నారో అదేవిధంగా కొనసాగించాలని నానో యూరియా నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము శాఖ సెక్రెటరీ నక్కన బోయిన శాంతారావు నాయకులు తిగుళ్ల నాగులు చిట్టి మోదు చిన్న లింగయ్య బాలాజీ వీరయ్య ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కరకగూడెం ఎస్సై పి వి ఎన్ రావు

**కరకగూడెం,ప్రభాతవార్త:**



వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కరకగూడెం ఎస్సై పి వి ఎన్ రావు కోరారు. మండల ప్రజలందరూ అధికారులు సమైక్యంగా పనిచేసి ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని కోరారు.




## రైతుల పరిహారం వారి ఖాతాలో జమ చేయాలి

- నాగపూర్ హైవే నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలి
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**మధిర జూలై 23 ప్రభాతవార్త:**



నాగపూర్ అమరావతి ఎక్స్ప్రెస్ హైవే రహదారి విస్తరణ పనుల కింద భూమిని కోల్పోయిన రైతులకు పరిహారాన్ని తక్షణమే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారంమధిర మండల పరిధిలో ఖాజీపురం గ్రామంలో నాగపూర్ అమరావతి జాతీయ రహదారి విస్తరణ లో భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఉదారంగా వ్యవహరించి న్యాయమైన పరిహారం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యం అలసత్వం కారణంగా పరిహారం వాస్తవ రైతులకు కాకుండా వక్ఫ్ బోర్డు కు జమ చేశారని ఆయన ప్రభుత్వ తీరును విమర్శించారు. మాటూరు రెవెన్యూ పరిధిలోని సుమారు 200 ఎకరాల భూములు దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు సైతం కలిగి ఉన్నారని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ తప్పుల కారణంగా ఆ భూములు వక్ఫ్ బోర్డుగా నమోదు కావడంతో రైతులు కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నారని అన్నారు. ధరణి పోర్టల్ రైతులకు ఇబ్బందిగా మారిందని దాన్ని ప్రక్షాళన చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ రికార్డులను సరిచేయాలని న్యాయపోరాటం చేస్తున్న రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. విస్తరణలో పోతున్న 10 ఎకరాల భూమికి కేంద్రం ఇచ్చిన పరిహారాన్ని వక్ఫ్ బోర్డు కు జమ చేయడమనేది ప్రభుత్వం రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. పరిహారం అందించే విషయంలో టైటిల్ డిస్ప్యూట్ ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో రెవెన్యూ తప్పిదాలను సరిదిద్దుకొని వాస్తవ సాగుదారులకు పరిహారం ఇవ్వకుండా ఏకపక్షంగా అనాలోచితంగా వక్ఫ్ బోర్డు కు రూ. 2 కోట్లను ఎలా జమ చేశారో చెప్పాలన్నారు . ఖమ్మం జిల్లా నుంచి నేతృత్వం వహిస్తున్న రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మధిర శాసనసభ నుంచి నేతృత్వం వహిస్తున్నటువంటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఇచ్చే పరిహారాన్ని అందించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భూ బాధితులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ జిల్లా నాయకులు,రామిశెట్టి నాగేశ్వరావు,మర్శకట్ల స్వర్ణకార్, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,మాదిరాజ్ సాయిరాం,గౌసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించిందని ,కావున మండల ప్రజలు ఎవరు బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలని ,అలాగే ఏదైనా సంఘటన జరిగితే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలు ఈ నెంబర్ 9347149313 కు సమాచారం అందించాలని అన్నారు.

# ఊరును ముంచిన వాగులు

- జలదిగ్భంధంలో మణుగూరు పట్టణం
- పోటెత్తిన కట్టువాగు, మొట్లవాగులు





**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :**
మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీవర్షానికి మణుగూరు పట్టణం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. మణుగూరు పట్టణాన్ని రెండుగా చీల్చుకుంటూ ఉధ్రుతంగా ప్రవహించిన కట్టువాగు, మొట్లవాగులు లోతట్టు ప్రాంతాలన్నింటిని ముంచివేశాయి. పట్టణంలో ప్రధాన ప్రాంతాలైన సుందరయ్యనగర్, శ్రీశ్రీనగర్, ఆదర్శనగర్, బాపణకుంట, మంగళిగట్ట, మామిడితోట గుంపులల్లోని పలు ఇండ్లలోకి భారీగా వరదనీరు వచ్చిచేరింది. మండల పరిధిలోని పగిడేరు గ్రామంతో పట్టణ ప్రాంతానికి పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. ఊరచెరువు, పేరంటాళ్లచెరువు అలుగలకు భారీగా వరదనీరు చేరడంతో గ్రామానికి వెళ్లాల్సిన రహదారులు పూర్తిగా తెగిపోయాయి. సింగరేణి సంస్థలోని ఓబీ వరద నీరు కూడా కట్టువాగు, మొట్లవాగులకు అనుసంధానం కావడంతో ఊహించినదానికంటే అధికంగా వరదపెరిగి క్షణాల్లోనే భారీ మురుగునీరు ఇండ్లలోకి చేరడంతో పట్టణ ప్రాంతంలోని పలువురు ఆవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాత్రివేళ ప్రాణాలు కాపాడుకునేందుకు మౌనికా రెస్టారెంట్, బాలాజీనగర్ వాసులు కట్టుబట్టలతోనే ఇండ్లలో నుంచి బయటికి వచ్చేశారు. మొట్లవాగు నుంచి జోరుగా ప్రవహించిన వరద ఆదర్శనగర్ మీదుగా మామిడితోట గుంపు, చాకలి ఐలమ్మనగర్ ప్రాంతాలను దాటుకుంటూ కోడిపుంజులవాగుకు కలవాల్సిన ప్రదేశంలో కాల్వ వె డల్పు కుదించుకుపోవడంతో వరద నీరంతా ఎదురుపోటువేసి పలు ఇండ్లను ముంచివేసింది. ఇటీవల కాల్వల పూడికతీతల పనులలో అధికారుల అశ్రద్ధ మూలంగా నీరు వేగంగా వెళ్లాల్సిన పరిస్థితులు మందగించి కాల్వలు పొర్లి రోడ్లమీదుగా ప్రవహిస్తూ ఇండ్లలోకి చేరాయి. పలుప్రాంతాల్లో అధికారులు పర్యటించినప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు చేయడానికి అవకాశంలేక లోతట్టు ప్రాంతాలతో పాటు ముంపుకు గురైన ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. కోడిపుంజులవాగు ఉదృతికి ఎస్ఎంఎస్ హాస్టల్ పరిస్థితి భయానకంగా మారడంతో ముందస్తు జాగ్రత్తగా హాస్టల్ విద్యార్థులను ఇతరప్రాంతాలకు తరలించారు. ప్రధానంగా పట్టణంలో కాల్వలపై ఆక్రమణలు అధికంకావడంతో పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వరదనీరు రోజూవారి మురుగునీరు కాల్వల్లో కలిసేందుకు అవకాశం లేకుండా పోయింది. భారీవర్షాల సూచనలతో అధికారులు కాల్వలు శుభ్రం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ పలువురు వ్యాపారస్తులు డ్రైనేజీ శుభ్రం చేసే పనులను అడ్డుకోవడం కూడా ఈ వరద ఉదృతికి కారణమైందని పలువురు వాపోతున్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి మొట్లవాగు వరకు ఉన్న డ్రైనేజీని శుభ్రం చేయడానికి రవిఫిల్లింగ్ స్టేషన్ గత కొన్ని సంవత్సరాలుగా తమ పలుకుబడితో అడ్డుకోవడం మూలంగా గడిచిన దశాబ్దకాలంగా ప్రధాన డ్రైనేజీ పూర్తిగా పూడుకుపోయి వర్షపునీరు మొత్తం రోడ్డుపైనే నిలిచిపోతుంది.

మంగళవారం కురిసిన భారీవర్షంలో మణుగూరు ప్రాంతంలో వింత చోటుచేసుకుంది. కురుస్తున్న వర్షపునీరు మొత్తం బూడితతో నిండి ఉండడం మూలంగా బూడితవర్షం కురిసిందా అన్నట్లుగా మణుగూరు ప్రాంతంలోనీ ఇండ్లన్నీ బూడిదమయమయ్యాయి. ఇదే విషయాన్ని అధికారులు కూడా గుర్తించలేకపోవడం స్థానిక ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏ పరిస్థితుల్లో ఇటువంటి బూడిద వర్షం కురిసిందన్నది తేల్చాల్సిన అవసరం ఉందని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రతీఏటా వర్షాకాలంలో ఇటువంటి వరద ఉదృతి పరిస్థితులు ఏర్పడినప్పుడు హడావుడి చేస్తున్న అధికారులు వర్షం వెలిసిన తర్వాత వరదనీరు జారిపోగానే పనులు పక్కకు పడేస్తున్నారు. మణుగూరులో తలెత్తుతున్న వరదలకు ప్రధాన కారణంగా ఉన్న సింగరేణి డంప్‌యార్డు, ఓసీ జలాలు ఒక కారణంకాగా ఊరిలోకి వస్తున్నవరద కాల్వల ఆక్రమణ మూలంగా పట్టణాన్ని ముంచివేయడం మరోకారణంగా పేర్కొంటున్న స్థానికులు ఇప్పటికైనా మేల్కొని ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా కఠినచర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ అధికారులు ప్రతీ ప్రాంతాన్ని సందర్శిస్తూ ముంపుకు గురైన ఇండ్లను గుర్తించడంతోపాటు రానున్న రెండుమూడు రోజుల్లో కూడా భారీ వర్ష సూచనలు ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేశారు.





# దుమ్ముగూడెంలో బారీ వర్షం

- సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటమునక
- భారీ వర్షంతో అలుగు పోసుకున్న చిన్నగుబ్బలమంగీ ప్రాజెక్టు

**దుమ్ముగూడెం, ప్రబాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలో బుదవారం భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు చెరువులకు భారీగా వరద నీరు చేరింది. మండలంలోని పర్ణశాల సమీపంలో కురిసిన బారీ వర్షానికి సీతవాగులో వరద నీరు చేరి పర్ణశాల సమీపంలో ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీట మునిగింది. సీతవాగులో బారీగా నీరు చేరడంతో సీతవాగు వద్ద ఉన్న సీతమ్మవారి విగ్రహంతో పాటు నారచీరల ప్రదేశం శ్రీరాముని రాతి సింహాసనం, తదితర పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో పర్ణశాలకు వచ్చే భక్తులు సీతమ్మవారి నారచీరల ప్రదేశం తిలకించకుండానే వెను తిరిగారు. దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ పరిసర ప్రాంతాల్లో బారీ వర్షం కురవడంతో ఛత్తీస్గడ్ సరిహద్దున ఉన్న చిన్నగుబ్బలమంగీ ప్రాజెక్టులో వరద నీరు బారీగా చేరింది. దీంతో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో అలుగుద్వారా నీరు ప్రవహిస్తుంది. అలాగే మండలంలోని తూరుబాక గ్రామసమీపంలో భద్రాచలం, చర్ల ప్రదాన రహదారిపై కల్వర్టు కృంగిపోవడంతో ఆర్ అండ్ బీ అధికారులు అట్టి నిర్మాణ పనులను చేపట్టారు. రహదారి డైవర్షన్ ఇవ్వడంతో డైవర్షన్ ఇచ్చిన రహదారి సమీపంలోకి వర్షం నీరు చేరింది. ఇటీవల కాలంలో బుదవారం కురిసిన వర్షం బారీ స్థాయిలో నమోదైంది.






# మధ్యాహ్నానికే పాఠశాలకు తాళం..

- గుట్టుగా సంతకాలు పెట్టి ఇంటిబాట పట్టిన వైనం
- ఆగమవుతున్న విద్యార్థుల భవిష్యత్
- చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్
- ఉపాధ్యాయుల తీరుపై సర్వత్రా విమర్శలు..

**కూసుమంచి, జులై 23 (ప్రభాతవార్త) :**
విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యను భ్రష్టుపట్టిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో నైనా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుదేమోనని భావించిన విద్యార్థులకి ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారింది. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతి లేకుండానే బుధవారం మధ్యాహ్నానికే బడికి తాళం వేసి ఎంచక్కా ఇంటి బాటపట్టారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది పోయి సొంత పనుల కోసం ఏకంగా పాఠశాలను మూసి వేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మౌళిక వసతులను కల్పిస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకి వచ్చిన రోజే ఉపాధ్యాయులు బడి ఎగ్గొట్టడం సర్వత్రా చర్చనీయాంశం అయింది.




**-గాడి తప్పిన ప్రభుత్వ ఉపాధ్యాయులు**

సాధారణంగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరవుతారు. కానీ, పిల్లి కళ్ళుమూసుకుని పాలు తాగుతూ తనని ఎవరూ చూడటం లేదన్న చందంగా సదరు ఉపాధ్యాయులే విధులకి హాజరైనట్లుగా ఉపాధ్యాయుల హాజరు పట్టికలో సంతకాలు పెట్టుకుని, ఆపై నిబంధనలకి విరుద్ధంగా గుట్టుగా పాఠశాలకు తాళం వేసి విధులకు దుమ్మా కొట్టడం గమనార్హం. సమాజంలో గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వీరి వైఖరి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చేలా మారింది. కొందరు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో సన్మార్గంలో నడుస్తూ తరగతి గది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దుతుంటే గాడి తప్పిన నాయకన్ గూడెం ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ ను ఎలా రూపు దిద్దుతారనే ప్రశ్నకి సమాధానం దొరకక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ప్రభుత్వం నుండి నెల నెలా వచ్చే ఐదంకెల వేతనం పై ఉన్న శ్రద్ధ విధుల పట్ల,విద్యార్థుల భవిష్యత్ పై లేకపోవడం శోచనీయం. సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బాధ్యతారాహిత్యంతో అడ్డదారిలో బడులు ఎగ్గొట్టడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**-బడికి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య**
**-బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం మధ్యాహ్నానికే పాఠశాలకి తాళం వేయడం ప్రభుత్వ వ్యతిరేక చర్య అని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమీషనర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**-ఎంఈవో వివరణ...**

ఇదే విషయంపై ఎంఈవో రాయల వీరస్వామిని ఫోన్ లో వివరణ కోరగా, విద్యార్థిసంఘాల బంద్ పిలుపులో భాగంగా మండలవ్యాప్తంగా విద్యార్థులందరూ పాఠశాలలకు హాజరైన తరువాత విద్యార్థిసంఘ నాయకులు బంద్ చేపించారు. మండలం మొత్తం చేశారు. మండలకేంద్రంలోని పాఠశాలలలో కూడా బంద్ చేశారు.



అయినా ఉపాధ్యాయులంతా సాయంత్రం స్కూల్ అయిపోయే సమయం వరకు ఉన్నాం. నాయకన్ గూడెం పాఠశాలలో ఉపాధ్యాయులు ఎప్పుడు వెళ్లారనేది నేను తెలుసుకుని, వాస్తవం అయితే వారిపై చర్యలు తీసుకుంటాం..అని తెలిపారు. విద్యార్థి సంఘాల బంద్ రోజు ఉపాధ్యాయులు కూడా వెళ్లిపోవచ్చని సర్క్యులర్ ఏమైనా ఉందా అని అడిగితే అలాంటిదేమీ ఉండదు. విద్యార్థులు వెళ్లిపోయినా, ఉపాధ్యాయులు పాఠశాల సమయం అయిపోయేవరకు పాఠశాలలోనే ఉండాలని తెలిపారు.

# కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీ నామ శుభాకాంక్షలు

**యువతకు మార్గదర్శి కేటీఆర్ - మాజీ ఎంపీ నామ**

**ప్రభాతవార్త/ఖమ్మం :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని (జూలై 24) పురస్కరించుకొని, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కొరకు, పరిశ్రమలు, ఐటీ రంగం, మున్సిపాలిటీ అభివృద్ధిలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా ఐటీ రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలతో మమేకమై, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా గుర్తుచేశారు. ఆయన అంకితభావం, కార్యదీక్ష, ప్రజల పట్ల నిబద్ధత ఓ అసాధారణ నాయకుడిని తీర్చిదిద్దిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ కిట్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు, మొక్కల నాటు, హరితహారం, అన్నదాన కార్యక్రమాలు జరగడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని ఆశించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై గళమెత్తే ధైర్యమైన నాయకుడిగా ఆయన కనిపిస్తారని పేర్కొన్నారు. సమస్యలపై పరిష్కార దిశగా ఆలోచించగల నైపుణ్యం ఆయనకు ప్రత్యేకత



అన్నారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి, దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. యువతకు మార్గదర్శిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన నేతగా కేటీఆర్‌ను అభివర్ణించారు. ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ఉంటుందని నామ అభిప్రాయపడ్డారు. తండ్రి కేసీఆర్ మార్గంలో తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడిగా కేటీఆర్ అని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఆయనతోనే ఉంటుందని తెల్పుతూ, కేటీఆర్‌కి దీర్ఘాయుష్, మంచి ఆరోగ్యం, విజయవంతమైన రాజకీయ జీవితంతో ముందుకు సాగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని నామ తెలిపారు.




# జిల్లాలో ఎరువుల కొరత లేదు

**-కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
**-ఎరువుల ఫిర్యాదుల సెల్ ఏర్పాటు**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై 23, ప్రభాత వార్త:**

జిల్లా కేంద్రం, కలెక్టరేట్ లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు.ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి, ప్రత్తి, అపరాలు, మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు. వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. రైతులు తమ ఆధార్ కార్డ్ పిఓఎస్ మిషన్ ద్వారా ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యుత్ బకాయి చెక్కును ఎంపీడీవోకు అందజేసిన కాంగ్రెస్ నేతలు

**రఘునాథపాలెం జూలై 23 ప్రభాత వార్త:**

గత ప్రభుత్వంలో రఘునాథపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మదర్ థెరిసా ఆశ్రమం నుంచి ఎమ్మార్వో ఆఫీస్ ఖమ్మం వరకు ఇల్లందు పోయే రోడ్డు లో డివైడర్ల మధ్య సెంట్రల్ లైటింగ్ లైట్లు సంబంధించి విద్యుత్ బిల్లుకు సంబంధించిన చెక్కును కాంగ్రెస్ నేతలు బుధవారం ఎంపీడీవో కు అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ తాతా రఘురాం రఘునాథపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లకు వివిధ వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ధనిక ప్రభుత్వం అని చెప్పుకునే గత ప్రభుత్వంలో అన్ని రకాలుగా గ్రామ పంచాయతీల ఆర్థిక వనరులపై దాడి చేసి పంచాయతీలను నిర్వీర్యం చేశారు.కనీసం బ్లీచింగ్ కి కూడా నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిని కల్పించారు .విద్యుత్ బిల్లుల బకాయిలు నామం పెట్టారని వారు ఆరోపించారు ఈ విషయం ను కొన్ని రోజుల క్రితం విద్యుత్ దీపాల పెండింగ్ బిల్లులను గురించి మన తెలంగాణ



రాష్ట్ర వ్యవసాయ, మార్కెట్, చేనేత జౌళి శాఖ మాత్యులు గౌరవనీయులైన శ్రీ తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ నేతలు తీసుకెళ్లారు వారు వెంటనే స్పందించి గత ప్రభుత్వం చేసిన సుమారు 18,00,000 / రూపాయలు పెండింగ్ విద్యుత్ బిల్లులను ప్రభుత్వం ద్వారా విడుదల చేసి గ్రామ పంచాయతీ ఖాతా లో జమ చేయడం జరిగింది.జమ అయిన మొత్తాన్ని రఘునాథ పాలెం విద్యుత్ శాఖ అధికారి గారికి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో గారు చెక్కు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,బీఈవో,రఘునాథ పాలెం శిథిలీ అధ్యక్షుడు తాతా రఘురాం,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయన వెంకట నర్సయ్య ,మార్కెట్ డైరెక్టర్ రెంటాల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ మందా బుచ్చి బాబు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు పందుల ఉపేందర్, డైరెక్టర్ చిక్కుళ్ళ రామయ్య ,మాజీ డైరెక్టర్ నంద్యానాయక్ ,యువజన నాయకుడు చందర్, గంగమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లిక రామకృష్ణ మరియు జగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.రఘునాథపాలెం గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి అంటే తుమ్మల ,తుమ్మల అంటే అభివృద్ధి అనే విధంగా పరుగులు పెట్టిస్తు , అభివృద్ధికి చిరునామాగా నిలిచిన గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారికి రఘునాథపాలెం ప్రజలు ఎప్పుడు కృతజ్ఞత భావం తోఉంటారని, తుమ్మల నాగేశ్వర్ రావు గారు చేసిన పనులు కల కాలం ప్రజల గుండెల్లో ఉంటాయని తమరి ఆశయాలకు అనుగుణంగా రఘునాథపాలెం మండల ప్రజలు తమరి వెంట ఇప్పుడు ఎప్పుడు ఉంటారని అభినందనలు మరియు ఆనందాన్ని సంతోషాన్ని తెలియజేయడం జరిగింది.

# ఘనంగా పొదిల రవికుమార్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 23 ప్రభాత వార్త**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ జన్మదిన వేడుకలు ఆయన నివాసం నందు బుధవారం సన్నిహితులు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకుల మధ్య ఘనంగా జరిగింది.. అనంతరం శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన చిన్నపాటి సభలో జిల్లా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి మాట్లాడుతూ అందరి ఆత్మీయులు మన రవన్న అని రవన్న తనకు చిన్ననాటి నుండి తెలుసని రవన్న పుట్టినరోజు వేడుకలకు రావడం ఆనందంగా వున్నదని చెప్పారు. మరియు నగర ప్రముఖులు కొత్తా సీతారాములు, పసుపులేటి దేవేందర్, ఆర్ జె సి కృష్ణ, కనకం జనార్దన్, చామకూరి వెంకట నారాయణ, రావర్తి శరత్, తాళ్లూరి హనుమంతరావు,మెంతుల శ్రీశైలం, మదూరి పూర్ణ, సముద్రాల శ్రీను, జి వి వి ఎల్ నరసింహారావు, చౌడం నరసింహారావు, గీత వెంకన్న, సత్యాల మధు, బండారు నాగేశ్వరరావు, సంపత నరసింహారావు ,నాంపల్లి శంకరయ్య,అనంతుల నరసింహారావు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, గోళ్ల వెంకటి, గోళ్ల చంద్రకళ, జి శ్రీదేవి, విప్లవ్ కుమార్, మాటేటి రవి, ఎర్రా అప్పారావు వాకటి రమేష్, గోకుల్, పోలూరి రమేష్, విక్రమ్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.



# పాలియేటివ్ కేర్ సెంటర్‌ను పరిశీలించిన డి.ఎం.హెచ్.ఓ

**-రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి**

**ఖమ్మం జూలై 23, ప్రభాత వార్త:**

జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాలియేటివ్ కేర్ ఉపశమన కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి బుధవారం సందర్శించి పేషంట్ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న పేషంట్లకు అందిస్తున్న చికిత్సలు, వ్యాధి వల్ల కలిగే నొప్పి, తీవ్రమైన బాధలకు వారికి లభిస్తున్న ఉపశమనాన్ని పేషంట్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వుండి సేవలు అందిస్తున్న డాక్టర్, నర్సింగ్ ఆఫీసర్ల విధుల గురించి, ఇస్తున్న ట్రీట్మెంట్ గురించి, పేషంట్లకు





లభిస్తున్న ఉపశమనం, ఓదార్పు మద్దతు గురించి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషంట్లకు పాలియేటివ్ కేర్ లో డాక్టర్, నర్సింగ్ ఆఫీసర్లు, వార్డుబాయిల ప్రత్యక్ష పర్యవేక్షణతో సంపూర్ణ చికిత్సలను అందిస్తూ వారికి శారీరక,మానసిక ప్రశాంతతను కూడా కల్పించే వాతావరణాన్ని కల్పించి తీవ్రమైన వ్యాధి కారక వేదన, పీడన నుంచి విముక్తి కల్గిస్తూ మళ్లీ వాళ్లు పూర్తిగా కోలుకొని ఆరోగ్యవంతులుగా సిద్ధం కావడానికి పాలియేటివ్ కేర్ లు దోహద పడుతున్నాయని, రౌండ్ ద క్లాక్, ఇరవై నాలుగ్గంటలు మంచి సేవలు, సౌకర్యాలతో పాటు పేషంట్లకు కౌన్సిలింగ్ ద్వారా వారి ప్రవర్తనల్లో మంచి ఆరోగ్యకరమైన మార్పును, జీవితం పట్ల, తోటివారి పట్ల, సమాజం పట్ల సామాజిక, నైతిక దృక్పథంతో జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా పాలియేటివ్ కేర్ సేవలు వున్నాయని అన్నారు. ఇక్కడ డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది సొంత మనుషుల లాగ పేషంట్లతో ప్రేమగా వుంటూ సేవలు అందిస్తున్నారని, పేషంట్ల కుటుంబ సభ్యులు, బంధువులు కూడా తరచుగా వచ్చి కలుస్తుంటారని, ఇక్కడ వుండి కూడా వారికి సేవలు అందిస్తున్నారని, పేషంట్లు చికిత్సలకు మంచిగా స్పందించి తొందరగా కోలుకోవాలని, మానసికంగా కుంగిపోవద్దని, అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవడానికి మానసికంగా, శారీరకంగా పూర్తిగా సిద్ధంగా వుండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. పాలియేటివ్ కేర్ పేషంట్లను సందర్శించిన వారిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, మెడికల్ ఆఫీసర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ సూపరిండెంట్ డా.కిరణ్, హెచ్.ఓ.డి. డా. ఎల్.కిరణ్ కుమార్, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, ఎస్టాబ్లిష్మెంట్ సూపరింటెండెంట్ రవి కిషోర్, నందగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో వరదముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :





పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు పట్టణం, మండలంలోని వరదముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి డంప్‌యార్డు నుంచి వస్తున్న నీటి ప్రవాహాలను నివాసప్రాంతాలకు రాకుండా శాశ్వత పరిష్కారానికి సింగరేణి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానన్నారు. పట్టణంలోని కట్టువాగు, మొట్లవాగుల పూడికతీత పనులతో పాటు కోడిపుంజులవాగు పూడికతీత పనులు జరుగుతున్నాయని, ఇందులో కొన్ని పనులు సకాలంలో పూర్తికావడం వలన కురుస్తున్న భారీవర్షాలకు ముంపు తీవ్రత తగ్గిందన్నారు. తొలుత ఆయన పట్టణంలోని మొట్లవాగు, కట్టువాగు, కోడిపుంజులవాగు వరదతీవ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, రామిరెడ్డి, కురం రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల పాత పోడుభూముల జోలికి వెళ్లొద్దు

**- కొత్తగా అడవులు నరికితే చర్యలు తీసుకోవాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :





ఆదివాసీలు అడవులను నమ్ముకొని బతికేవారని, వారి పాత పోడుభూముల జోలికి వెళ్లవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆళ్లపల్లి, గుండాల మండలాల ఫారెస్టు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగా అడవులు నరికితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అడవులను నరకవద్దనే అంశంపై ఫారెస్టుశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రత్యేక సదస్సులు నిర్వహించాలన్నారు. అడవులను కాపాడే బాధ్యత అధికారులదేనన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలాల ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- అన్నిపనులను త్వరగా పూర్తిచేయాలి**

పినపాక నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులన్ని త్వరగా పూర్తిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీడీఏ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పనుల్లో ఎక్కడాకూడా జాప్యం జరగకూడదన్నారు. కొత్తగా అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు తయారుచేయాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఈఈ హరీష్, డీఈ మధుకర్, ఏఈ ప్రభాకర్, ఐవీఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి వెంకటమ్మకు రూ.40వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులూ.. కరుణించరూ..

**- ఇందిరమ్మ లబ్ధిదారుల ఆవేదన**

అశ్వాపురం(ప్రభాతవార్త):



మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని ఇందిరమ్మ ఇళ్ల అబ్ధిదారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.ప్రభుత్వం ఆగస్టు 1 లోపు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులు లబ్ధిదారులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వాటిని వారిని జాబితా నుండి తొలగిస్తామని చెపుతున్నారని, దేవుడు కరుణించినా పూజారి కరుణించనట్టు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినా అధికారులు పట్టించు కోట్లేదని,ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి దాదాపు నెల రోజులు కావస్తుంది.కానీ అధికారులు వచ్చి ఇంకా ఫోటోలు తీసుకొని ఆన్లైన్ చెయ్యలేదని,ఇళ్ల నిర్మాణం కోసం పాత గుడిసెలు తీసివేసి,ఇసుక, మెటల్ ను తోలుకొని రెడీ గా ఉన్నామని,కానీ అధికారులు ఇవ్వాళ రేపు అంటున్నారని,వున్న ఇల్లు తీసివేసి వున్న మాకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చినందుకు సంతోష పడాలో,ఇంకా ఆన్లైన్ చేయనందుకు బాధ పడాలో అర్థం కావట్లేదని ఆవేదన చెందుతున్నారు.ఈ విషయంపై ప్రభాత వార్త సంబంధిత అధికారి హౌసింగ్ ఎ ఈ గారిని వివరణ కోరగా వారు వెంకటాపురం యాప్ ఆన్లైన్ లో లేదని,ఆఫ్ లైన్ లో చూపిస్తుందని ఇట్టి దానిని ఏ విధంగా చేయాలో కలెక్టరేట్ లో తెలుసుకొని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు.ఏది ఏమైనా త్వరగా ఈ సమస్య కు పరిష్కారం చూపాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

# మండలంలో భారీ వర్షం

**- పొంగిపొర్లిన వాగులు, స్తంభించిన రాకపోకలు**



కరకగూడెం, ప్రభాతవార్త:

మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి కరకగూడెం పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కారణంగా ఇండ్లలోకి నీళ్లు చేరడంతో పాటు రోడ్లన్నీ జలమయం అయ్యాయి. నీట మునిగిన ఇండ్లలోని పరిస్థితిని తహసీల్దార్ ప్రతాప్, ఎంపీడీవో దేవా వర కుమార్, పంచాయతీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం అయ్యాయి. సమత్ భట్టుపల్లి గ్రామ బూడిద వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ప్రధాన రహదారైనా మణుగూరు, ఏడుల్లా బయ్యారం నుంచి కరకగూడెం గ్రామానికి రాకపోకలు నిలిచాయి. వాగు ఉధృతంగా ప్రవహిస్తుడటంతో తహసీల్దార్ గంట ప్రతాప్, సీఐ వెంకటేశ్వర్లు వాగును పరిశీలించి ఆయకట్టు రైతులకు పలు సూచనలు చేశారు.




# ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23 :** మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 2025సంవత్సరంలో రెండవ విడత ప్రవేశాల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలలో ప్రవేశాల కోసం ఈ నెల 22వ తేదీ నుంచి 31వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రిసియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ (సివిల్), డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్‌లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన మ్యానిపాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసుకున్నవారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఆన్‌లైన్‌లో అప్లైచేసుకోవాలని, ఈ అవకాశాన్ని జిల్లా, పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# మండలంలో కురిసిన భారీ వర్షం

**- పొంగి పొర్లిన వాగులు, చెరువులు**

పినపాక, ప్రభాతవార్త, జులై 23:

మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని పెద్దవాగు ఉధృతంగా ప్రవహించింది,చెరువులు నిండి పొంగి పొర్లాయి. మండల పరిధిలోని గోపాలరావుపేట,ఇ బయ్యారం, తదితర గ్రామాలలో వర్షపు నీరు రహదారిపై చేరి ప్రజలు ఇబ్బందికి గురయ్యారు. ఎటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్థానిక అధికారులు ఎంపీడీవో తాసిల్దార్ ఎంపీ ఓ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలకుండా చర్యలు తీసుకున్నారు. వరదలు వల్ల ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపినట్లైతే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ గోపాలకృష్ణ కోరారు.మండల పరిధిలోని పలు ప్రాంతాలను స్థానిక ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ బుధవారం సందర్శించి ప్రజలకు తగు సూచనలు చేశారు భారీ వర్షాలు పడి వరదలు వచ్చే సమయంలో ఎవరో కూడా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సహాయం పొంది సురక్షిత ప్రాంతాలకు వచ్చేలా సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ ప్రయాణలు చేసే క్రమంలో చెరువులు,వాగులు కాలువలు దాటే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దు అని సూచించారు. భారీ వర్షాలు పడే నేపథ్యంలో నియోజవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ప్రజలకు తగిన సూచనలు ఇస్తూ వరదలు వచ్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని, అధికారులకు సహకరిస్తూ సురక్షిత ప్రాంతాలకు రావాలని కోరారు. అధికారులు స్థానికంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# యాజమాన్యం గుర్తిపు సంఘం సమీక్ష సమావేశం



**ఇల్లందు, అర్బన్, జులై 19, ప్రభాతవార్త :**

ఇల్లందు ఏరియా పరిధిలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు కార్మిక సంక్షేమానికి యాజమాన్యం తీసుకుంటున్న చర్యల పైన యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్యలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జి.యం. కార్యాలయంలో జీఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా లో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలను/విన్నపాల గురించి గుర్తిపు సంఘం తరపున ఏరియా జి.యం. దృష్టి కి తీసుకువచ్చి సమస్యల పరిష్కార దిశకై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియా జి.యం. శ్రీ వి.కృష్ణయ్య స్పందించి, సాధ్యమయ్యంత వరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఓ టు జీఎం రామస్వామి, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు, జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, క్వాలిటీ మేనేజర్ కే.రామదాస్, డాక్టర్ కే. శారద దేవి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, గుర్తింపు సంఘం తరపున నాయకులు రాజారం, ముస్తఫా, శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కార్డు పునరుద్ధరణకు అవకాశం



**ఇల్లందు, అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :**

ఇల్లందు ఏరియా లోని విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గత ఏడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 125 మంది అందజేయలేదన్నారు. కార్డు రెన్యువల్ చేయించు కోకపోతే వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు.

# గిరిజన ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయాలి

## - మాధవ నాయక్



**ఇల్లందు టౌన్, జూలై 23, ప్రభాతవార్త:**

వ్యక్తిగత స్వార్థాలకు దూరంగా ఉండి గిరిజన ఉద్యోగుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం చీఫ్ అడ్వైజర్ పి. మాధవ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్టీయూసీలో ఉన్న ఓ ముఖ్య నేత ఇతర యూనియన్లలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులను ఐఎన్టీయూసీ చేరాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విధానం సరైంది కాదని తీవ్రంగా తప్పుపట్టారు. ఐ ఎన్ టి యు సి లో ఉంటేనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పడం దారుణం అన్నారు. అధికారులు కూడా గ్రూపు రాజకీయాలకు పాల్పడడం సరైన కాదని తెలిపారు. బాధ్యతలో ఉన్న సంఘ నాయకులు రాజకీయాలకతీతంగా గిరిజన కార్మికుల సమస్యలపై స్పందించాలన్నారు. అసోసియేషన్ ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాలన్న నిబంధనలను కొనసాగించాలని, రెండుసార్లు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా పనిచేసినవారు ఇకపై తిరిగి పోటీ చేయకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. సింగరేణి ప్రాంతాల్లో ఏజెన్సీ గిరిజనుల హక్కుల కోసం రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్ ప్రకారం 100 గిరిజన ఉద్యోగుల భర్తీకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికుల్లో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీలకు హైపవర్ కమిటీ వేతనాలు, సదుపాయాలు, సామాజిక భద్రత లాంటి హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సింగరేణి గిరిజన ఉద్యోగులు ముఖ్యంగా అధికారులు స్వార్థ ప్రయోజనాలు వీడి ఐక్యతతో, బాధ్యతతో గిరిజన జాతి అభివృద్ధికి పడాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు మాలోత్ హరి సింగ్, వెంకటేశ్వర్లు, కోదండరాం, బాలాజీ, కిషోర్, దివ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# 200 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం..

## - బస్ స్టేషన్ సంబరాలలో ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, జులై 23, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని కొనసాగిస్తున్నదని, ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మహిళల ఉచిత ప్రయాణాన్ని పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్ స్టేషన్లలో సంబురాలు జరిపారు. అందులో భాగంగా ఇల్లందు బస్టాండ్ వద్ద ప్రతిరోజు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం పథకం 18 నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని చేరుకోవటం సంతోషకరమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటైన 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు, మహిళా స్వయం శక్తి రుణాలు, ప్రతి ఇంటికి 200 యూనిట్ ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లులతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఖమ్మం నుంచి ఇల్లందుకు రాత్రి 10 నుంచి 11 గంటల మధ్యలో రెండు సర్వీస్ లు పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ సునీత, గ్యారేజ్ ఇంచార్జ్ ఎన్.వి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బొల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఉల్లింగ సతీష్, కొక్కు నాగేశ్వరరావు, జాఫర్, ఎర్రసంగి వెంకన్న, నిర్మల, ఇందిరా మహిళ స్వయం శక్తి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి

## - టీబీజీకేఎస్ నేత జాఫర్ హుస్సేన్



**ఇల్లందు, అర్బన్, జులై 23, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలనిటీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్ అన్నారు. గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డులో హయ్యర్ సెంటర్ కు రిఫరల్ కాబడిన రోగులను అన్ ఫిట్ చేయకపోవడం, విధులకు అనుమతించకపోవడం వలన ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఆయన అన్నారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, వైద్యశాలల్లో బిపి, షుగర్ తో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు ప్రారంభించడానికి తక్షణమే కార్యచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో అవసరమైన యంత్రాలను తక్షణమే కొనుగోలు చేసి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుకు కృషి చేయాలని అన్నారు.. పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించి వెంటనే వాటా కార్మికులకు చెల్లించాలని కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఇల్లందు అర్బన్ జులై 23, ప్రభాతవార్త :**




విద్యారంగ సంస్థలు నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం తలపెట్టిన బంద్ ఇల్లందులో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాజేష్, పి.డి.ఎస్.యు పట్టణ కార్యదర్శి సాయి, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యుడు కిషన్, పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ ,డీఈవో, పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని, ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, శిథిలవస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని, రేష్నలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని, తదితర డిమాండ్లతో చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు, ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఈర్ల రవి, మండల కార్యదర్శి అనిల్ యాదవ్,ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు అన్వేష్, శివ,పి డి ఎస్ యు మండల కమిటీ సభ్యులు శ్రవణ్, రాజేష్, పి.డి.ఎస్.యు నాయకులు మహేష్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా యూరియాను అందించాలి..

**ఇల్లందు అర్బన్, జులై 23, ప్రభాతవార్త:**

రైతులకు సరిపడా యూరియా, డి ఎ పి సరఫరా చేయాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో బుధవారం కొమరారం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇల్లందు మండలంలో 90 శాతం వరి, మొక్కజొన్న, పత్తి, మిరప, కంది తదితర కూరగాయ పంటలు వేస్తారన్నారు. ఈ పంటలకు సరిపడా యూరియా, డి ఏ పి దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా డిఎపి ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడెం సంపత్, పూసల శ్రీహరి, వినోద్, బానోతు రాజేష్, జర్పుల కుమార్, రవి,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా యార్లగడ్డ శ్రీరాములు వర్ధంతి

**దమ్మపేట రూరల్ జూలై 23 ప్రభాతవార్త :**

దివంగత సిపిఐ పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు 32 వ వర్ధంతి దమ్మపేట సిపిఐ మండలపార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ మండలకార్యదర్శి సుంకిపాక ధర్మా అధ్యక్షతన జరిగింది .తొలుత యార్లగడ్డ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ధర్మా మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన సిద్ధాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతబూని సమసమాజం కోసం, కష్టజీవుల కోసం తన జీవితం మొత్తం పేద ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటయోధుడు కామ్రేడ్ యార్లగడ్డ శ్రీరాములు అన్నారు. శ్రీరాములు బాటలోనే నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు . ఈ




కార్యక్రమంలో వెలిచేటి ఉమాకాంత్, తంగెళ్లమూడి శివ కృష్ణ, బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ, జాన్ బీ, నక్కా నాగమణి, ఈశ్వరి, గాజుబోయిన కృష్ణవేణి, మేరుగు వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దమ్మపేట రూరల్ జూలై 23 ప్రభాతవార్త:**

మాజీ ఐటి శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను నేటి సాయంత్రం దమ్మపేట మాజీ



సొసైటీ అధ్యక్షులు, మాజీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నిర్వహించనున్నట్లు రావు జోగేశ్వరరావు తెలియజేశారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు.

## పీహెచ్‌సీల వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో సమీక్ష

**కొత్తగూడెం, జూలై 23 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమావేశంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి పూర్తి సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సంభావ్య అత్యవసర పరిస్థితులలో తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడటానికి గర్భిణీలు వారి అంచనా వేసిన డెలివరీ తేదీ దగ్గర పడుతున్న వారిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించబడతారని నిర్ధారించుకోవాలని అన్నారు.



ఈ కాలంలో కాలానుగుణ మరియు వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని చెప్పారు. ఈ అనారోగ్యాల వ్యాప్తిని నియంత్రించడానికి కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలను తీవ్రతరం చేయవలసిన అవసరాన్ని వివరించారు. అన్ని ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ప్రజారోగ్య సమస్యలకు త్వరగా స్పందించడానికి వారి సంబంధిత ప్రధాన కార్యాలయంలో ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరన్, డాక్టర్ పి. స్పందన,డాక్టర్ తేజశ్రీ పాల్గొన్నారు.

## రహదారిపై గోతులను పూడ్చాలని గ్రామస్తులు ధర్నా...

**లక్ష్మీదేవిపల్లి, జూలై 23 – ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషగిరినగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని హేమచంద్రపురం బైపాస్ రోడ్డు .. పై ఏర్పడిన గుంతలను కూర్చోవాలని శేషగిరినగర్ గ్రామస్తులు బుధవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. గత కొన్నాళ్ల నుండి శేషగిరినగర్ బైపాస్ రహదారిపై అనేకచోట్ల పెద్దపెద్ద గుంటలు ఏర్పడి నిత్యం వాహనదారులు ప్రమాదాలు గురవుతున్నారు. ఈ బైపాస్ రహదారి గుండా రోజుకి బొగ్గు ట్రిప్పర్లు. రవాణా లారీలు. పాల్వంచ టేకులపల్లి మహబూబాద్ వరంగల్ మీదుగా అనేక వాహనాలు ఈ బైపాస్ రోడ్డు గుండా ప్రయాణాలు



కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో స్థానికులు ఆగ్రహించి రోడ్డుపై బేటాయించి వెంటనే ఈ రహదారిని మరమ్మతులు చేయాలని ప్రభుత్వానికి అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## స్థానిక సంస్థలకు సిద్ధం కండి..

**- బిజెపి బిజెపి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 23 – ప్రభాతవార్త:**

స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని హమాలీ కాలనీలో శ్రీ సాయిరాం ఫంక్షన్ హాల్ లో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యశాలలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని ఉన్నారు ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లాలని ప్రజల సమస్యల మీద ఉద్యమ కార్య చరణ రూపొందించి ఉద్యమాలు చేయాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని



ప్రత్యామ్నాయం బిజెపిని అని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, నరేంద్రబాబు, గొడుగు శ్రీధర్, నవీన్, గోవింద చారి, రావుల రాము, కవిత, ధనలక్ష్మీ, రమాదేవి, అరుణ, కళా, పవన్ కళ్యాణ్, రాజేష్, వినోద్ కుమార్, పాపయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డీఓ సమీక్ష...

**సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించ తలపెట్టుతున్న దృష్ట్యా నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం



ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేంద్ర గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయుట గురించి, స్పెషల్ ఇంటెన్సు రివిజన్ 2025 గురించి, నియోజకవర్గంలో 22 పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓటర్లు దాటిన ఉన్నవారిని రేషనలైజేషన్ చేసి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుట గురించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి ఆమోదించారు. గుర్తించిన పోలింగ్ కేంద్రాలు సత్తుపల్లి మండలంలో ఆరు ఏంసూరు మండలంలో నాలుగు కల్లూరు మండలంలో ఏడు పెనుబల్లి మండలంలో నాలుగు తల్లాడ మండలంలో ఒకటే చొప్పున కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దారు శివకుమార్, ఆర్ ఐ లు జాస్మియా,హరిప్రసాద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, తెలుగుదేశం అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు, టిఆర్ఎస్,సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు వారు హాజరయ్యారు.




## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త:**



స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ నేడు అనగా గురువారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు, పాఠశాల ప్రహరీ గోడలకు శంకుస్థాపనలతో పాటు నూతనంగా నిర్మించిన పాఠశాలల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించనున్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు,మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకను జయప్రదం చేయండి

**అశ్వారావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త:**



యంగ్ అండ్ డైనమిక్ లీడర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు నేడు అనగా గురువారం అశ్వారావుపేట పట్టణంలో జరుగుతాయని బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రెసిడెంట్ సత్యవరసు సంపూర్ణ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి షాప్ వద్ద కేక్ కటింగ్ ఉంటుంది కావున బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీలోని అన్ని అనుబంధ సంఘ నాయకులు హాజరై కెటిఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కారారు.

## వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ యయాతి రాజు**

**అశ్వారావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త:**



రాబోయే 2,3 రోజులు వర్షాలు విస్తారంగా పడే అవకాశం ఉన్నందువలన మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ యయాతి రోజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని అన్నారు. అలాగే చిన్న పిల్లలు కాలువలు దగ్గరికి అధికంగా నీళ్లు పారే డ్రెనేజీల దగ్గరికి చిన్న పిల్లలను వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అధిక వర్షాలతో వాగులు వంకలు, ఉప్పొంగినప్పుడు వాటిని దాటి ప్రయాణించకూడదు ముఖ్యంగా రైతులు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు వర్షం కారణంగా వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఎక్కువగా ఉండటం వలన వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని అన్నారు. రోడ్లపై వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తే ఆ మార్గంలో రాకపోకలు నివారించాలని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వీధుల్లో రహదారుల వద్ద ఐరన్ కరెంటు స్తంభాలు తీగలు ఐరన్ వైర్లు తడిగా ఉండే అవకాశం ఉండటంతో వాటిని పట్టుకోవడం లాంటి చేయవద్దని అన్నారు. అలాగే తీవ్ర వర్షాలు కారణంగా పాత ఇల్లులు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి ఇళ్లను ముందుగానే ఖాళీ చేయాలని సూచించారు. మండల ప్రజలు ప్రమాదకర అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయాలని, అశ్వరావుపేట పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ కోరారు. అంతేకాకుండా అత్యవసరమైతే 8712682062, 8712682063 నెంబర్‌లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలుపే మా లక్ష్యం

తల్లాడ, జులై 23, ప్రభాతవార్త

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలుపే మా లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు తెలిపారు. బుధవారం తల్లాడ లోని జీఎన్ఆర్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్య చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో భాజపా అన్నిస్థానాలలో పోటీ చేస్తుందని, అత్యధిక స్థానాలు గెలవడమే మన లక్షమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, మండల ప్రబారి రేఖ సత్యనారాయణ యాదవ్, మండల కన్వీనర్ ఆపతి వెంకట రామారావు,



జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు, మండలం ప్రధాన కార్యదర్శిలు రాయల రమేష్, పెరిక కిరణ్, కోశాధికారి యొద్దనపూడి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, గుండెల గురునాథం, కార్యదర్శులు చల్ల నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, వీరయ్య, సీనియర్ నాయకులు పులి వెంకటేశ్వర్లు, మరసకట్ల బాబురావు, నాయకులు సమ్మెట రాంబాబు, బెల్లంకొండ రవితేజ, చెడే నరసింహారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: యూఎస్పిసి డిమాండ్

కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా వారం సింగరేణి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తాసిల్దార్ సింగరేణి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్పిసి నేతలు మాట్లాడుతూ విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25న ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనేనిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.పదవి విరమణ పొందిన రిటైర్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న



డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి సంఘాల నాయకులు బానోత్ రాందాస్ కె.వి కృష్ణా రావు,బానోత్ మంగీలాల్, ఎం హరీష్, తీ.శ్రీనివాసరావు, అజ్మీరా బన్సీలాల్ అజ్మీరా వీరు నాయక్ నాగలక్ష్మి, ఫణికుమార్, రామకృష్ణ, అజ్మీరా దారు, చిట్టిబాబు, రాంబాబు, ఎం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు షాపు ఎదుట స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలి

- ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
- రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలి
- వర్షం కురుస్తున్న సమయంలో రైతులు చెట్ల కిందికి వెళ్ళవద్దు
- పిడుగు పాట్లు పట్ల తస్మాత్ జాగ్రత్త
- నానో యూరియా, నానో డిఏపి వలన రైతులకు ప్రయోజనం
- వర్షాలు తగ్గినంక రైతులు యూరియాను వేయాలి
- జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

కామేపల్లి,జూలై 23 ప్రభాతవార్త:





జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య కామేప ల్లి మండల పరిధిలోని కామేప ల్లి సొసైటీ,కొత్త లింగాల,గోవిం ద్రాల,తాళ్లగూడెం,బాసిత్ నగర్ గ్రామాల్లో ఎరువుల దుకాణాల ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు.ఎరువుల డీలర్లు రైతులకు కనిపించే వి ధంగా దుకాణాల వద్ద బయట స్టాకు బోర్డును చేయాలని ఆ స్టాక్ బోర్డులో ఎరువుల నిల్వ లు ఎప్పటికప్పుడు నమోదు చేస్తుండాలని , గోడౌన్ లో ఉన్న ఫిజికల్ స్టాక్ పిఓస్ మిషన్ లో ఉన్న స్టాక్ కు స్టాక్ రిజిస్టర్ ల లో ఉండే స్టాకులకు సరి సమా నంగా ఉండాలని కోరారు.రై తులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,బిల్లు ఇచ్చిన తర్వా త ఆ రైతు సంతకము తీసుకోవాలని,రైతులకు వారికి ఉన్న సాగు భూమి ప్రకారమే సరిప డా యూరియా ఇవ్వాలని కోరారు.ఆయా సూచనలు అతిక్ర మించినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించా రు.అనంతరం రైతులకు నానో యూరియా,నానో డి ఎ పి వలన కలిగే ఉపయోగాలను వివరించారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఇప్పుడే యూరియా వేసుకున్నట్లయితే ఆది భూమిలోకి వెళ్లి లీచింగ్ లాస్ అవటం ద్వారా పంటల కు ఉపయోగపడకపోవడం అనేది జరుగుతుందని,వర్ష ము తగ్గిన తర్వాత తెరప ఇ చ్చిన వెంటనే రైతులు పంటల కు యూరియా వాడకం చేసు కున్నట్లయితే చాలా ప్రయోజ నం ఉంటుందని వివరించా రు.వర్షాలు బాగా కురిసేటప్పు డు రైతులు ఎవరూ కూడా చెట్ల కింద ఉండవద్దని ఎందుకంటే పిడుగుపాటు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు తప్పని సరిగా ఆయిల్ పామ్ సాగు ను చేపట్టాలని తద్వారా మం చి దిగుబడులు లాభాలు పొందవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ శాఖ అధికారి బి.తారా దేవి,వ్యవసాయ విస్తరణ అధి కారులు బి.జగదీశ్వర్,జి.జ్ఞాన దీపక్ రెడ్డి,సొసైటీ సీఈవో గాదె నాగయ్య, డీలర్లు బాలబోయిన వేలాద్రి, గంగారపు నాగేశ్వరరావు, మోతుకూరు సీతయ్య,మురళీ,రైతులు వల్లభనేని అశోక్, అనుమంచినేని రమేష్, అనుమంచినేని శ్రీనివాస్,బొరి గొర్ల రమేష్,నరేందర్,తడికబె ళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.






**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

తల్లాడ, జులై 23, ప్రభాతవార్త:



విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతు బుధవారం తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ లో భాగంగా విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులని బహిష్కరణ చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడిఎస్ యూ) ఖమ్మం జిల్లా కోశాధికారి గాజుల శశి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడం లో ప్రభుత్వం విఫలం అయింది అని, నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేడని, జిల్లా లో రెగ్యులర్ పూర్తి స్థాయి లో ఉపాధ్యాయులు లేక విద్యారంగం కుంటు పడిందని, విద్యా నాణ్యత పడిపోయిందని, దేశంలో తెలంగాణ విద్యా శాతం అట్టడుగునా ఉన్నదని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయికరణ చేస్తున్నారని, శాస్రియ విద్యా విధానం అమలు చేయడం లేదని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని, గురుకులాలకు సొంత భవనాల నిర్మించాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ఉచిత బస్సు పాస్ ల సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని, గురుకులాల్లో అశాస్త్రీయంగా వచ్చిన సమయపాలన మార్చాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలనీ, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు నగేష్, అభిలాష్, అనిల్, రియాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరాలో టియుడబ్ల్యూజే జిల్లా మహాసభలు

- రానున్న మంత్రులు, ఐజేయు అగ్రనేతలు

వైరా జూలై 23 ప్రభాతవార్త:

టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా మహాసభలు ఖమ్మం జిల్లా వైరా లోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరగనుంది. ఈ జిల్లా మహాసభలకు శబరి గార్డెన్ సుందరంగా ముస్తాబయింది. ఈ మహాసభలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు ఎంపీలు కార్పొరేషన్ చైర్మెన్ లు పలువురు ప్రభుత్వ అధికారులతో పాటు ఐజే యు టి యు డబ్ల్యూ జే అగ్రనేతలు పాల్గొనున్నారు .ఈ యొక్క జిల్లా మహాసభలో కు ఖమ్మం జిల్లాలోని టీయూడబ్ల్యూఐజేయు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వైరా ఆహ్వాన సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, గద్వాల్ రవీందర్, సత్తెనపల్లి లక్ష్మాచారి, ఆది శ్రీకాంత్, అక్కిశేటి రవితేజ, సూతకాని శ్రీకాంత్, అతావుల్లా, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిది ద్వంద వైఖరి

## - చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో పెట్టించండి

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు



**కల్లూరు, జూలై 23, ప్రభాతవార్త**

బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రేమ ఉంటే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సత్తుపల్లి పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో, కల్లూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో బీజేపీ ది దొంగ వైఖరి అని, వారికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఒకవైపు బీసీ ముఖ్యమంత్రి చేస్తామని చెబుతూనే మరోవైపు బీసీలకు వ్యతిరేకంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారని ఇలా అయితే రాబోయే ఎన్నికల్లో బిజెపికి బీసీ సమాజం గట్టిగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చటానికి ఇతర రాష్ట్రాల అభిప్రాయాలు అవసరం లేదని తమిళనాడులో రిజర్వేషన్ సమయంలో కూడా అలా జరగలేదని గుర్తు చేశారు. ముస్లింలను బూచిగా చూపించి మత రాజకీయాలకు తెర లేపే ప్రయత్నం బీజేపీ చేస్తుందని, దీన్ని బిజెపిలో ఉన్నటువంటి బీసీ సోదరులు కూడా గమనించాలని, లేనిపక్షంలో బీసీ జాతికి మీరు ద్రోహం చేసిన వాళ్ళు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల్లి శ్రీను, జిల్లా కార్యదర్శి బూడిద రామకృష్ణ, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, గౌడ్ బీసీ సంఘం యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, సాదు సత్యనారాయణ, శీలం వెంకటనారాయణ, రామారావు, కల్లూరు మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, కల్లూరు పట్టణ అధ్యక్షులు బయ్యారపు నరేంద్ర, ఎనుముల రాము, మండేల సుబ్బారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**పెనుబల్లి, జూలై 23, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండలంలోని 21 గ్రామాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం విస్తృతంగా పర్యటించి 14 కళ్యాణ లక్ష్మి చెక్కులు, 41 ముఖ్య మంత్రి సహాయ నిధి రూ.10.63 లక్షలు చెక్కులను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు అందజేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజలకు దగ్గరగా ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక పార్టీ నాయకులకు సూచించారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు...

## - వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త :**





సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మోలిక సదుపాయాలు కల్పించాలని భాగంలో సత్తుపల్లి మండలంలో కాకర్లపల్లి, ఏం సూర్ మండలం లింగపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సింగరేణి ఆధ్వర్యంలో 18 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు బుధవారం ప్రారంభించారు. సింగరేణి సహకారంతో ఒక్కొక్క వాటర్ ప్లాంట్ తొమ్మిది లక్షలతో నిర్మించిన ఈ వాటర్ ప్లాంట్ల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు త్రాగునీటి సౌకర్యం కల్పించినట్లు అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కాకర్లపల్లి పాఠశాల చిన్నారులకు స్వీట్స్ అందించి, చిన్నారులతో ముచ్చదించటం జరిగింది.. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామం లో నూతన 5 ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయటంతో వాటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఏజీఎం సివిల్ రామకృష్ణ, సివిల్ ఎస్సీ రవికుమార్, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి ,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, కమల్ పాషా, కాకర్లపల్లి కాంగ్రెస్ నాయకులు పువల్ల ఉమా, మాజీ ఎంపీపీ చల్లూరి వెంకటేశ్వరరావు, కిలారి వెంకటేశ్వరరావు, పొదిలి మరేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ బాబు, ఏంసూరు మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వెల్ది జగన్మోహన్రావు ఎర్ర సత్యం సురేష్ జల్ది ప్రసాద్, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు...

# రైతులకు షరతులు లేకుండా ఎరువులు అందించాలి..

## - ఏఐయుకెఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన....



**సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సీజన్లో అవసరమైన యూరియా డిఏపి షరతులు లేకుండా వెంటనే రైతాంగానికి అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ పున్నం సత్యనారాయణ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ప్రారంభమైనయని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఇతర మంత్రులు అధికారులు యూరియా డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరం ఉన్నంత రైతులు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన ఇచ్చారని వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని ఆయన అన్నారు. సహకార సంఘాలు డిసిఎంఎస్ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని కిలోమీటర్ల దూరంలో గంటలు తరబడి లైన్లో ఉండి తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒకటి లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని ఏమాత్రం ఈ సీజన్ కి ఇవి సరిపోవటం లేదని వారు పాసుబుక్కు ఆధారంగా ఎరువులు ఇవ్వటం వలన కౌలు రైతులు అసలురైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వాస్తవ సాగుదారులను వ్యవసాయ అధికారులు ద్వారా గుర్తించి పంటకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కనీసం ఎకరానికి నాలుగైదు బస్తాలు ఇవ్వాలని అఖిలభారత సంఘం డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు సున్నం రాజారావు, కొరస వెంకటేష్, మండల నాయకులు విశ్వనాథం, పాకాల కృష్ణారావు, హనుమంతరావు, గుండు పోలయ్య, వెంకటేష్, దేవి, వెంకట నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# కొండెక్కిన కోడిగుడ్డు

## - భారీగా పెరిగిన కోడిగుడ్ల ధరలు

## - ఒక్క గుడ్డు ధర 7 రూపాయలు

**కల్లూరు, జూలై 23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పలు గ్రామాలలో కోడి గుడ్డు ధర కొండెక్కింది .దీంతో కోడిగుడ్డు ప్రియులు ఇబ్బందులు పడుతున్నారు. ఉత్పత్తి తక్కువ డిమాండ్ ఎక్కువ ఉండటంతో ధర మండిపోతుంది. 30 గుడ్లు గల ట్రే ధర 250 రూపాయలు పలుకుతుండగా ఒక్క గుడ్డు ఏడు రూపాయలు పైగా వ్యాపారస్తులు అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం వానాకాలం కావడంతో గుడ్డు ధరకు విపరీతమైన ధర పెరిగి డిమాండ్ కూడా పెరిగింది. చికెన్ ధర సామాన్యంగా ఉన్నాగుడ్డు ధర మాత్రం ఆకాశం వైపు చూస్తుంది. వసతి గృహాలు జన్మదినోత్సవాలకు కేక్ కటింగ్లు పాఠశాల విద్యార్థులకు తప్పనిసరిగా అందించాలని నిబంధన ఉండటంతో కోడిగుడ్డు కు ధర విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కోడిగుడ్డు ప్రియులకు తక్కువ ధరకు కౌంటర్లు పెట్టి అందించాలని ,ఉత్పత్తిని ఎక్కువగా పెంచాలని ఉత్పత్తిని పెంచి తక్కువ ధరకు ఇచ్చి ధరను అదుపులో ఉంచాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పోస్టాఫీసుల్లో యూపీఐ సేవలు ప్రారంభం

**కల్లూరు, జూలై 23, ప్రభాతవార్త:**

ఇప్పటి వరకు పోస్టాఫీసుల్లో లావాదేవీలు చేయాలంటే తప్పనిసరిగా నగదు అవసరం ఉండేది. ఇకపై రాష్ట్రంలోని అన్ని ప్రధాన పోస్టాఫీసుల్లో యూపీఐ పేమెంట్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 32 ప్రధాన, 689 సబ్, 5,006 బ్రాంచ్ పోస్టాఫీసుల్లో యూపీఐ చెల్లింపులు చేసుకునే సౌకర్యం కల్పించారు. ఫోన్ తో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నేరుగా చెల్లించుకునే ఈ సదుపాయం వినియోగదారులకు మరింత సౌలభ్యం కలిగించనుంది.

# సత్తుపల్లిలో మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు...

**సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త :**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ర్ల సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరు కాగా బుధవారం ఘనంగా జరిగాయి.. అనంతరం ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్బంగా కేక్ కట్ చేసి, మీనాక్షి నటరాజన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయుకులు, చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కమల్ పాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి సమస్యలను విన్నవిస్తున్న పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత రావెళ్ళ కృష్ణారావు



నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

నేలకొండపల్లి మండలం లోను, మూటాపురం గ్రామం నందు నెలకొన్న వివిధ అపరిష్క ృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం హైదరాబాదు నందు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు, ముటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వాసుతో కలిసి వినతి పత్రాలను అందజేశారు. అలాగే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వారు పూల బొకేను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మూటాపురం గ్రామంలో ఇంకొంత మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే, గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని వారు మంత్రి పొంగులేటికి విజ్ఞప్తి చేసారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చూడాలని వారు కోరారు. ఈ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతం




నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నేలకొండపల్లి లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను తరగతులను బహిష్కరించి బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు లదోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలిని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ,రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, గురుకులాలు జనరల్, హాస్టళ్ళకు సొంత భవనంలను నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, ఎస్ఎఫ్ఐ నేలకొండపల్లి మండల నాయకులు ప్రవీణ్ ,నవీన్, హరీష్ ,రవీందర్ ,సాయి భరత్ ప్రణయ్, మోలానా, రాజు, ఉపేందర్ ,మణికంఠ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ రామదాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ డిసిపి గా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ మంగాపురంతండాకు చెందిన తేజావత్ రాందాస్ ను పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, ముతాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లం వాసు బుధవారం హైదరాబాదు నందు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. డిసిపి తేజావత్ రాందాస్ మంచి పోలీసు అధికారి గానే కాకుండా నాటక రంగం నందు మంచి అనుభవం ఉన్న కళాకారుడుగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఏడాదికి దేవుని మాన్యం కౌలు వేలం రూ.2 లక్షల 41 వేలు



శ్రీ రాజగోపాల స్వామి దేవాలయ పాలక మండలి చైర్మన్ మన్నె రవి, ఈవో కాముని శ్రీకాంత్, దేవాలయం అర్చకులు ఎం.రామనుజాచార్యులు, పాలక మండలి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

నేలకొండపల్లి గ్రామం లోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం భూముల కౌలు వేలం పాటను బుధవారం సదరు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించగా ఒక ఏడాదికి రెండు లక్షల 40 వేలు వేలం పాటను గ్రామంకు చెందిన రైతు కాశబోయిన ఉప్పలయ్య దక్కించుకున్నారు. మొత్తం దేవాలయం భూమి 13 ఎకరాల 25 కుంటల భూమికి సంబంధించి మూడేళ్ళకు గాను ఆదేవాలయం పాలక మండలి కమిటీ సమక్షంలో కౌలు వేలం పాటను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

# 200 కోట్ల మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు..

### - మహిళలకు వరం ఉచిత ప్రయాణం ఎమ్మెల్యే...



సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో మహిళా మణిలకు ఏర్పాటుచేసిన ఉచిత బస్సు ప్రయాణం ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళలుఉచిత బస్సు ప్రయాణం సంబరాల కార్యక్రమంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడు వరకు రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత పర్యాయాలు చేసి 6680 కోట్లు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా మహిళలందరినీ ఈసందర్భంగా అభినందించారు. అలాగే సత్తుపల్లి డిపో పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 1,73,32,735 మంది మహిళలు ప్రయాణం చేసి61.43 కోట్లు ఒక్క సత్తుపల్లి డిపో లోనే మహిళలు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహిళల ద్వారా అడిగి తెలుసుకొని అన్నారు. అలాగే ఖమ్మం ఆర్టీసీ రీజియన్ పరిధిలో7.38 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేసి లబ్ధి పొందారని ఆమె అన్నారు. ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్ బాబు ఆర్టీసీ డిఎం యు రాజలక్ష్మి, మండల, పట్టణ,పార్టీ అధ్యక్షులు శివ వేణు,గాది చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి సామేలు, మానుకోట ప్రసాదు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.




## 25న జరిగే మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

### - ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు

నేలకొండపల్లి, జూలై 23 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించేందుకు ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచ్చేయనున్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సొసైటీల చైర్మన్ లు, దేవాలయాల పాలక మండలి కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ జడ్పీటీసీ మెంబర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పొంగులేటి శ్రీనన్న అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేయాలని ఆయన కోరారు.

## విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### - పీడీఎస్‌యూ నాయకులు కొక్కిరేణి గోపి

కూసుమంచి, జూలై 23 (ప్రభాతవార్త) :



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. కూసుమంచి మండల పీడీఎస్ యు నాయకులు కొక్కిరేణి గోపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, కంసలి తండా, కోక్యాతండా ప్రాథమిక పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఈఓ, డీఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టి, నిధులు కేటాయించాలని, పెండింగ్ మెస్ బిల్లుల చెల్లించాలని కోరారు. గురుకులాలలో ఆ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని చెప్పారు. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు సురేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అర్హులైన ముస్లిం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు జారీ**

**ఖబరస్తాన్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల**




ఖమ్మం, జూలై 23, ప్రభాతవార్త

పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరానికి 4 పక్కల 4 ఖబరస్తాన్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, గత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హయాంలో ఖబరస్తాన్ ల ఏర్పాటుకు కృషి చేసి భూమి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారని మంత్రి ప్రశంసిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఖబరస్తాన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని మంత్రి అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఖబరస్తాన్ లకు కాంపౌండ్ వాల్, షెడ్, బోర్ వెల్ ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఫైర్ స్టేషన్ వద్ద కోటి రూపాయలు ఖర్చు చేసి షాది ఖానా నిర్మించామని, ప్రస్తుతం ఆ షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించామని, ఆ పనులు పూర్తి చేసి హజ్ హౌస్ క్రింద, ముస్లిం కమ్యూనిటీ మీటింగ్ హాల్ గా వినియోగించాలని మంత్రి తెలిపారు. గతంలో రెండు షాదిఖానాల నిర్మాణానికి రెండు కోట్లు చొప్పున 4 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి గుర్తు చేశారు. ముస్లిం మత పెద్దలందరూ కూర్చుని, అనువైన స్థలం చూపిస్తే షాదిఖానా నిర్మాణం చేపిస్తానని మంత్రి అన్నారు. లక్షల ఎకరాలలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ ముస్లింల అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నుంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 10 శాతం తప్పనిసరిగా ముస్లింలు ఉండాలని అన్నారు. గుడిసెలో ఉండే ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 శాతం పేద ముస్లిం యువతకే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ..

ఎల్.బీ. నగర్, ఖానాపురం, కొత్తగూడెం ప్రాంతాలలో 2 ఎకరాల చొప్పున మొత్తం 6 ఎకరాలు ఖబరస్తాన్ ఏర్పాటుకు కేటాయించడం జరిగిందని, 12 కోట్ల రూపాయల విలువ గల భూమి కేటాయించడంలో మంత్రి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఖబరస్తాన్ లో ఒక షట్టర్, బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురంధర్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ముస్లిం ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చిరునవ్వులతో, ప్రభుత్వం మనుగడ

**- మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ, భరోసా...**

**- అన్ని సంక్షేమ పథకాలు మహిళలకే...**

**- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



కొత్తగూడెం, జూలై 23 - (ప్రభాతవార్త):

మహిళల చిరునవ్వుతోనే ప్రభుత్వం మనుగడ సాగిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ నందు 200 కోట్ల ఉచిత ప్రయాణాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు విద్యాచందన, కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజే సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది ఇప్పటివరకు ప్రయాణాలు సాగించారన్నారు. దీని ద్వారా మహిళలకు ప్రయాణ చార్జీ రూపంలో రూ.6680 కోట్లు ఆదా అయ్యాయి అని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ మరియు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి అన్ని సంక్షేమ పథకాలను మహిళలకే రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 9 బస్సులు నడుపుతున్నారు అని తెలిపారు. మహిళలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ఏ సంక్షేమ పథకమైన ఇందిరమ్మ ఇల్లు, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అన్ని మహిళలకే రూపొందించడం జరిగిందన్నారు. మహిళలకు ఇవ్వడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. దేశంలోనే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు తెలంగాణ మోడల్ గా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం నుండి హైదరాబాద్, నాగపూర్, రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కొత్తగూడెం ప్రధాన నగరంగా రూపాంతరం చెందుతుందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారులతో పాటు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మణుగూరు నుండి కిరండోల్ రైల్వే లైన్ నిర్మాణానికి మంజూరు కాగా పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు 16 కిలోమీటర్ల రైల్వే లైన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఒకప్పుడు నష్టాలలో ఉన్న ఆర్టీసీ సంస్థ ప్రభుత్వం ఏర్పడిన 18 నెల కాలంలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో 6680 కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడించటం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొత్తగూడెం మరియు పాల్వంచలో నూతన బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడటం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఉపయోగపడుతున్నాయి అన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకొని మహిళలు ఉద్యోగాలకు, వైద్య అవసరాలకు, చదువుకోవడానికి ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని దీని ద్వారా ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం నింపిందన్నారు. అనంతరం జిల్లాలో మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిళా విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులకు, లబ్ది చేకూరిన మహిళలకు మంత్రి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాణ్యమైన ఆహారాన్ని హాస్టళ్ల విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**వారానికి ఒకసారి సంక్షేమ హాస్టళ్ళ తనిఖీకి ఆదేశాలు**

ఖమ్మం విద్యా విభాగం జూలై 23 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్డు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం క్రైం, జూలై 23 - (ప్రభాతవార్త):

ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.